


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శనివారం 15-01-2022 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 101 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## రైతులకు ఇచ్చే గౌరవానికి ప్రతీక సంక్రాంతి

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి





తాడేపల్లి : మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. భోగి సందర్భంగా సీఎం నివాసం వద్ద సంబరాలు జరిగాయి. గోశాల వద్ద సంప్రదాయబద్ధంగా నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో సీఎం జగన్ దంపతులు, మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పాల్గొన్నారు. పల్లె వాతావరణం ఉట్టిపడేలా పండుగ ఏర్పాట్లు చేశారు. గాయకులు మంగ్లీ, ఇంద్రావతి చౌహాన్ సంక్రాంతి పాటలతో ఆకట్టుకున్నారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. రైతులకు మనమంతా ఇచ్చే గౌరవానికి ప్రతీక సంక్రాంతి అని తెలిపారు. సంబురాలతో ప్రతి ఇంటా ఆనందాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. మంచి జరగాలని మనసారా కోరుకుంటూ.. తెలుగు రాష్ట్రాల ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.



### తెలుగు రాష్ట్రాల్లో

## భోగి పండుగ సందడి



హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో భోగి పండుగ సంబురాలు అంబరాన్నంటాయి. ఇంటి ముంగిళ్లలో రంగవల్లులు.. వీధి వీధిన భోగిమంటలతో సంక్రాంతి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటున్నారు. తెల్లవారుజాము నుంచే ఎక్కడ చూసినా భోగిమంటలతో.. ఇళ్ల ముందు రంగురంగుల రంగవల్లులు వేస్తూ చిన్న పెద్ద అందరూ సందడి చేస్తున్నారు. భోగి భోగభాగ్యాలు కలిగించాలని, ఏడాడంతా సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటూ భోగిమంటల వేసుకుంటున్నారు. ఇంట నవ ధాన్యాలు, సిరి సంపదలు ఏడాది పాటు ఉండాలని కోరుకుంటూ పాత వస్తువులను తీసివేస్తూ వాటితో భోగిమంటలు వేసుకుంటూ కేరింతలు కొడుతున్నారు.

## ఏపిలో కోవిడ్ నియంత్రణ చర్యలు భేష్

**- ప్రసంశించిన కేంద్ర ఆరోగ్యశాఖ - అటవీ విస్తీర్ణం వ్యాప్తిలో ఏపి టాప్**

**- సామాన్యుడికి అందుబాటులో వినోదమే ప్రభుత్వ లక్ష్యం**

**- సోలార్ పార్కుల అభివృద్ధికి రూ 580 కోట్లు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం**

**- విశాఖ జిల్లా జికే వీధి మండలం రోడ్డు ప్రమాదం బాధాకరం**

**- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కోవిడ్ నివారణ, నియంత్రణకు ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రధాని వీడియో కాన్ఫరెన్స్ లో కేంద్ర ఆరోగ్యశాఖ ప్రశంసించిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలపై స్పందించారు. 15-18 ఏళ్ల వారికి వ్యాక్సినేషన్ లో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని, 18 ఏళ్లు పైబడినవారికి మొదటి డోస్ 100 శాతం పూర్తి చేసిందని కేంద్ర ఆరోగ్యశాఖ వీడియో కాన్ఫరెన్స్ లో పేర్కొన్నట్లు తెలిపారు. అటవీ విస్తీర్ణం వ్యాప్తిలో ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హరితాంధ్రప్రదేశ్ కు ఇస్తున్న ప్రాధాన్యతకు అద్దం పడుతుందని అన్నారు. గత రెండేళ్లలో దేశంలో అటవీ విస్తీర్ణం 2261 చ.కి.మీ.గా నమోదు కాగా ఒక్క ఏపీలోనే 647 చ.కి.మీ పెరిగిందని అన్నారు. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా సమర్పించిన నివేదిక దీనిని ధ్రువీకరించిందని అన్నారు. 647 చదరపు కిలోమీటర్ల పెరుగుదల సాధించి ఏపి మొదటి స్థానంలో నిలువగా 632 చదరపు కిలోమీటర్లతో తెలంగాణ రెండో స్థానంలో 537 చదరపు కిలోమీటర్లతో ఒడిశా మూడో స్థానంలో కొనసాగుతున్నాయి. సామాన్యుడికి వినోదం అందుబాటులో ఉండాలన్న ఏపీ ప్రభుత్వ ఆలోచనను మెగాస్టార్ చిరంజీవి అభినందించారని అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డిని ప్రత్యేకంగా కలిసిన చిరంజీవి చిత్ర పరిశ్రమలోని సాధక బాధకాలను వివరించారని అన్నారు. సీఎం జగన్ సానుకూలంగా స్పందించడంపై మెగాస్టార్ సంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. సీఎంతో భేటీ అనంతరం చిరంజీవి మీడియాతో మాట్లాడుతూ ఇండస్ట్రీ, ఎగ్జిబిటర్ల సాధక బాధకాలు సీఎంకు వివరించానని అన్ని విషయాల పట్ల సానుకూలత వ్యక్తం చేసారని, స్పందన సంతృప్తికరంగా ఉందని, రెండు మూడు వారాల్లో ప్రభుత్వ నిర్ణయం ప్రకటించే అవకాశం ఉందని

తరువాయి 2లో..

## రాజకీయాలకు దూరంగా ఉన్నా : చిరంజీవి



హైదరాబాద్: రాజకీయాలకు తాను దూరంగా ఉన్నానని ప్రముఖ సినీనటుడు చిరంజీవి స్పష్టం చేశారు. చిరంజీవికి వైకాపా రాజ్యసభ సీటు ఇస్తున్నట్టు వస్తున్న వార్తలపై ఆయన స్పందించారు. తాను పదవులకు లోబడే వ్యక్తిని కాదని పేర్కొన్నారు. తనకు రాజ్యసభ సీటు ఇస్తారన్న వార్తలు ఊహాజనితమేనని, వాటిని ఖండిస్తున్నట్టు చెప్పారు. రాజకీయాలకు దూరంగా ఉన్న తనకు ఇలాంటి ఆఫర్లు రావని, వాటిని కోరుకోనని తెలిపారు. పదవులు కోరుకోవడం తన అభిమతం కాదని చిరంజీవి వెల్లడించారు. సినీ పరిశ్రమకు

తరువాయి 2లో..




## తెదేపా నేత చంద్రయ్య హత్య కేసు.. 8 మంది అరెస్టు

### వివరాలు వెల్లడించిన గుంటూరు రూరల్ ఎస్పీ విశాల్ గున్నీ



గుంటూరు: గుంటూరు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడులో తెదేపాకు చెందిన తోట చంద్రయ్య(42) గురువారం హత్యకు గురవడం సంచలనం రేపిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి 8 మంది నిందితులను అరెస్టు చేసినట్లు గుంటూరు రూరల్ ఎస్పీ విశాల్ గున్నీ వెల్లడించారు. దీనికి సంబంధించిన వివరాలను ఎస్పీ మీడియాకు వెల్లడించారు. ఎస్పీ మాట్లాడుతూ.. "చంద్రయ్య ద్విచక్రవాహనంపై వెళ్తుండగా దారిలో ఆపారు. ప్రతిఘటించేలోగా కత్తులతో దాడి చేసి దారుణంగా చంపేశారు. ఈ ఘటన గురువారం ఉదయం7 గంటల నుంచి 7.30 గంటల మధ్య జరిగింది. చంద్రయ్య కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాం. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని వివరాలు సేకరించారు. నిందితులను పట్టుకోవడానికి మొత్తంగా 4 బృందాలను ఏర్పాటు చేశాం. 4 బృందాల్లో కలిపి ఆరుగురు ఎస్ఐలు ఉన్నారు. హత్య జరిగిన 24 గంటల్లోనే నిందితులను పట్టుకున్నాం.

ఈ కేసులో మొత్తం 8 మందిని అరెస్టు చేశాం. వారిలో ప్రధాన నిందితుడు చింత శివరామయ్యతో పాటు చింత ఎలమంద కోటయ్య, సాని రఘురామయ్య, సాని రామకోటేశ్వరరావు, చింత శ్రీనివాసరావు, తోట ఆంజనేయులు, తోట శివనారాయణ, చింత ఆదినారాయణను అరెస్టు చేశాం.

ఈ కేసులో ప్రధాన నిందితుడు చింత శివరామయ్య, చంద్రయ్య

తరువాయి 2లో..

## ధర్మానకు పాజిటివ్

### ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం



శ్రీకాకుళం : శ్రీకాకుళం శాసన సభ్యులు ధర్మాన ప్రసాద రావుకు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. గత నాలుగు రోజులుగా రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రిమ్స్ ఆస్పత్రిలో వైద్య సేవలు చక్కగా ఉన్నాయని, ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలు ఉపయోగించుకోవాలని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి ప్రాధాన్యత ఇస్తుందని ఇందులో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సౌకర్యాలు మెరుగు పడ్డాయని, మంచి సేవలు లభిస్తున్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి డబ్బులు వృధా చేసుకోవద్దని ఆయన కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా మంచి వైద్య సేవలు లభ్యం అవుతున్నాయని ప్రజలు గ్రహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుత్రుల్లో ఆక్సీజన్ సౌలభ్యంతో పాటు అన్ని మందులు లభిస్తాయని, నిపుణులు అయిన వైద్యులు ఉన్నారని ఆయన తెలిపారు.

### ఫాబ్ ఆధ్వర్యంలో ఘనంగా

# పతంగుల పండుగ



భీమునిపట్నం : ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి (ఫాబ్) ఆధ్వర్యంలో శుక్రవారం పతంగుల పండుగ వేడుకగా నిర్వహించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో భీమిలి బీచ్ వద్ద పిల్లల కేరింతలతో గాలిపటాలను ఎగురవేశారు. ఫాబ్ తరపున పాల్గొన్న వారందరికీ గాలిపటాలను అందజేశారు. సంక్రాంతి అంటేనే గాలిపటాల పండగ అని , చిన్న పిల్లలకు ఉచితంగా గాలిపటాలను ఇచ్చి ఎగురవేయించడం చాలా ఆనందంగా ఉందని ఫాబ్ ప్రతినిధులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఫాబ్ సభ్యులు సన్నీ కాళ్ళ, సూర్య శ్రీనివాస్ ముసునూరి, సత్యనారాయణ విజ్జపు, రమణరావు కట్టమూరి, సాయి గుగ్గిళ్ల, దేవానంద్ మరియు డాక్టర్ లావణ్య కాళ్ళ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి పైప్ లైన్ ని ప్రారంభించిన ఎంపీపీ వాసురాజు



భీమునిపట్నం : భీమిలి మండలం రేఖవాణిపాలెం గ్రామ పంచాయతీ లో ముత్తుంశెట్టి అవంతి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు రేఖవాణిపాలెం గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ప్రకారం తాతాజీ నగరం లో మంచినీటి పైప్ లైన్ సర్పంచ్ సమ్మిడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూర్తి అయినా మంచి నీటి పైప్ లైన్ ని భీమిలి మండలం ఎంపీపీ వాసురాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో రేఖవానిపాలెం గ్రామ వార్డు సభ్యులు, వై ఎస్ ఆర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విశాఖ డైరీ పాల ధరలను తగ్గించాలి




దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : విశాఖ డైరీ పాలు పాల ఉత్పత్తులు ధరలను భారీగా పెంచుతూ చేసిన ప్రకటనను రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ దేవరాపల్లి మండల కార్యదర్శి గరికిన రాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. లేటర్ పాల ప్యాకెట్ పై 2రూ 200 గ్రా పేరుగు ప్యాకెట్ పై 1రూ చొప్పున అన్ని రకాల పాల ఉత్పత్తుల ధరలు పెంచిన ధరల ప్రకటనను వెంటనే రద్దు చేసి పాలు వాటి ఉత్పత్తుల ధరలు యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం పెంచిన కరెంట్ బిల్లు డీజిల్ పెట్రోల్ ధరలు నిత్యవసర సరుకుల ధరలు పన్నుల భారాలను మోస్తున్నారని ఈ కరోనా కాలంలో ప్రజలు ఆదాయం లేక అవస్థలు పడుతున్న తరుణంలో విశాఖ డైరీ యాజమాన్యం తీసుకున్న పాల ధరల పెంపు నిర్ణయం ప్రజలపై ఆర్థిక భారం మోపడ మేనని. కావున పెంచిన ధరలు వెంటనే రద్దు చేసి ప్రజలను ఆదుకోవాలని కోరుతూ లేని పక్షంలో ప్రజాందోళన చేపడతామని హెచ్చరించారు.

## స్వరూపానందేంద్ర సరస్వతి చేతుల మీదుగా కేలండర్ ఆవిష్కరణ



మధురవాడ: మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు పై వెలిసిన శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయం 2022 సంవత్సరం కేలండర్ సంక్రాంతి పండుగ సందర్భంగా గురువారం చినముసిడివాడ శారదా పీఠం స్వామీజీ స్వరూపానందేంద్ర సరస్వతి చేతుల మీదుగా ఆవిష్కరించారు, ఈ క్యాలెండర్ లో తేదిలు, వారాలు తిథిలు మరియు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయానికి సంబంధించిన ఉత్సవాల వివరాలుతో కూడిన కేలండర్ ను ఆవిష్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో 95వ కార్పొరేటర్ ముమ్మన దేవుడు, పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, ఉపాధ్యక్షులు పివిజి అప్పారావు, సెక్రటరీ నాగోతి తాతారావు కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు పిళ్లా మోహన్ శివ కృష్ణ, గూడేల రాజు, దుర్గాశి శోభన్ బాబు గ్రామ పెద్దలు పిళ్లా శ్రీనివాసరావు, ఆలయ ముఖ్య సభ్యులు పిళ్లా రాము, పి.వి.రమణమూర్తి, పిళ్లా అప్పన్న, పోతిన రాంబాబు మరియు ఆలయ అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో భోగి మంటలతో కళకళ



మాకవరపాలెం : ఊరువాడ భోగిమంటలతో కళకళలాడుతోంది. పల్లెలు పండగ శోభతో సందడిగా మారాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో భోగి సందడి నెలకుంది. పలు ప్రాంతాల్లో భోగిమంటలు వేసి ప్రజలు పండగ చేసుకున్నారు. భోగి రోజున రాబోయే తెల్లవారుజామున సూర్యుడు సంపూర్ణంగా ఉత్తరాయణానికి రాబోతున్నాడని తెలపటానికే పెద్ద అగ్ని రాశిని చలిమంట రూపంలో భోగి మంటగా వేసి చూపిస్తారు. లౌకికంగా ఈ చలి(భోగి)మంటలో ఇంట్లో ఉండే పనికిరాని వాటిని ఆ మంటలో వేస్తాం... అలా వేయడం వలన వ్యర్థపదార్థాలన్నీ దీనిలోనికి వెళ్ళిపోతాయి. ఈ మంటలకి ఆకర్షించబడి మంచుకి చేరిన ఎన్నో క్రిములు, కీటకాలు కూడా మంటలో పడి మరణించి మనకి రోగాల్ని కలిగించనీయవు. ఇక ఇక్కడ నుంచి క్రమక్రమంగా వాతావరణంలో చలిని తగ్గించి ఉష్ణోగ్రత పెరుగుతూ పోతుందని చెప్పడం కూడా భోగిమంట వేయటంలోని రహస్యం. అలాగే పితృదేవతలు ఊర్ధ్వ లోకాలు చేరుకోవటానికి మార్గం చూపించే దివ్యకాంతే ఈ భోగిమంటలు అని కూడా అంటారు. మరి ఆవుపేడతో ఎందుకు పిడకలు చేస్తారు అంటే ఆవు పిడకలని మంటగా వేసేటప్పుడు వచ్చే పొగతో మనిషికి శ్వాస సంబంధిత వ్యాధులేమైనా ఉంటే తొలగిపోతాయని, అలానే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అంటారు. అందుకే భోగిమంట చల్లారిన తరవాత పిడకల బూడిదని విభూధిగా రాసుకుంటారు. భోగిని పురస్కరించుకొని శుక్రవారం తెల్లవారు జామునే భోగి మంట వేసి పండగ వేడుకలకు శ్రీకారం చుట్టారు. పిల్లలు, పెద్దలు కుటుంబ సభ్యలతో కలిసి సందడిగా గడిపారు. భోగి పండుగ సందర్భంగా శుక్రవారం వేకువజామున లేచి స్నానాలు ఆచరించి భోగిమంటలు వేసుకున్నారు. బంధు మిత్రులతో కలిసి రెండురోజుల పాటుగా సరదాగా గడుపుతూ పిండివంటలతో జోరుగా హుషారుగా ఈ పండుగ వేడుకలు జరుపుకుంటారు.

## కొయ్యూరు సిఐ స్వామినాయుడుకు ఘన సత్కారం



గొలుగొండ : గంజాయి మాఫియాపై ప్రత్యేక దృష్టి సారించి స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపుతూ గంజాయి అక్రమ రవాణా నిర్మూలనకు తీవ్ర కృషి చేస్తున్న కొయ్యూరు సీఐ అల్లు స్వామినాయుడుకు జిల్లా పోలీసు ఉన్నతాధికారులు రివార్డు ఇచ్చిన సంగతి తెలిసిందే.ఈ మేరకు జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా కోఆర్డినేటర్ పుట్ట సూర్యప్రకాష్(చిన్న) కొయ్యూరు సర్కిల్ కార్యాలయంలో సిఐ స్వామినాయుడు, కేడిపేట ఎస్సై ఎ.సూర్యనారాయణలను దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హాజరైన పాత కృష్ణదేవిపేట సర్పంచ్ పందిరి సత్యంనాయుడు మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని అవలంబిస్తూ, విధినిర్వహణలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాతకృష్ణదేవిపేట వార్డు మెంబర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పాకలపాడులో వైభవంగా వీరమణికంఠ సంబరాలు



గొలుగొండ : గొలుగొండ మండలం పాకలపాడు గ్రామంలో మకర సంక్రాంతి సంబరాలలో భాగంగా అంగరంగ వైభవంగా సంబరాలు నిర్వహించారు. బోగి రోజు వేకువ జామున మేలుగోలుపు, గోమాత ఊరేగింపు మణికంఠుని రథోత్సవంలో ముక్కోటి దేవతలు వెంటరాగా అయ్యప్ప దివి నుంచి భూవైకుంఠానికి వేంచేయడంతో గ్రామ పురవీధులు పులకించాయి. వైకుంఠం నుంచి వచ్చిన స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. స్వామి వారి దివ్య మంగళ రూపాన్ని దర్శించుకుని భక్తులు పునీతులయ్యారు. స్వామివారికి ప్రాత్ణకాల ఆరాధన, అష్టోత్తరం, అభిషేకం అనంతరం రథోత్సవం నిర్వహించారు. అయితే వరుసగా రెండోఏడాది భక్తులు సహాయ సహకారాలతో రథోత్సవం నిర్వహించినట్లు అయ్యప్ప సేవాసమితి తెలియజేశారు. సామాన్యులు సైతం దేవదేవుడిని కనులారా వీక్షించారు. పూలరథాన్ని అధిరోహించి ఉదయం 10 గంటల వరకు పురవవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. మద్యాహ్నం మేలుగోలుపు కమిటీ ఆద్వర్యంలో మూడు వేలమందికి అన్నదానం చేసారు.

మొదటి పేజీ తరువాయి

# ఏపిలో కోవిడ్ నియంత్రణ చర్యలు భేష్

అన్నారు. సోలార్ పార్కుల అభివృద్ధికి 580 కోట్లు కేటాయించి దేశంలోనే నెంబర్ వన్ గా ఏపి నిలిచిందని అన్నారు. సౌర విద్యుత్ సామర్థ్యంలో దేశంలోనే మూడో అతి పెద్ద రాష్ట్రంగా ఏపి గుర్తింపు పొందిందని. వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చాక పునరుత్పాదక - సంప్రదాయేతర ఇంధన వనరులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.

విశాఖ జిల్లా జీకే వీధి మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదం తనను తీవ్రంగా కలచి వేసిందని. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని అన్నారు. గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఘాట్ రోడ్లో వెళ్లే వాహనాల కండిషన్ డ్రైవర్స్ ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోవాలని కోరారు.

బాబును, ఎల్లో మీడియాను నమ్ముకొని గెంతులేసిన పులి వేషగాళ్లకు ఇప్పుడు భవిష్యత్తు బోధపడుతోందని అన్నారు. ముందస్తు నోటీసులకే జడిసి పత్తా లేకుండా పారిపోతున్నారని, దర్యాప్తు, కోర్టు విచారణలు మిగిలే ఉన్నాయని గుర్తుచేసారు. శంకర్రావులాగే సొమ్మసిల్లి పడిపోతారో, దేశం విడిచి వెళ్తారో చూడాలని అన్నారు.

## తెదేపా నేత చంద్రయ్య హత్య కేసు.. 8 మంది అరెస్టు

మధ్య గత కొంత కాలంగా గొడవలు నడుస్తున్నాయి. సిమెంట్ రోడ్డు విషయంలో వీరిద్దరి మధ్య గొడవలు జరిగాయి. ఈ 8 మంది నిందితులు ఒకే గ్రామంలో ఉంటారు.. ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు. హత్య జరగడానికి ముందు నిందితుడు శివరామయ్య ఒక కార్యక్రమానికి వెళ్లాడు. అక్కడ.. తోట చంద్రయ్య అనే వ్యక్తి అతడిని చంపడానికి ప్రయత్నిస్తున్నాడని, అతని మీద తప్పకుండా దాడి చేస్తాడని కొంత మంది గ్రామస్థులు, కుటుంబసభ్యులు శివరామయ్యకు దృష్టికి తీసుకెళ్లారు. అప్పటికే వారిద్దరి మధ్య పాత కక్షలు ఉండటంతో చంద్రయ్య అతడిపై దాడి చేసే ముందే చంద్రయ్యపై దాడి చేయాలని శివరామయ్య నిర్ణయం తీసుకున్నాడు. దీంతో మరో ఏడుగురి సాయం తీసుకొని దారిలో వస్తుండగా బైక్‌ను ఆపి చంద్రయ్యను హతమార్చారు. అన్ని ఆధారాలతో ఈ 8 మందిని అరెస్టు చేశాం.

ప్రస్తుతం ప్రధాన నిందితుడు శివరామయ్య వెల్దుర్తి ఎంపీపీగా ఉన్నారు” అని ఎస్పీ వెల్లడించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని.. చట్టా చేతుల్లోకి తీసుకుంటే ఎవరినీ వదిలేది లేదని ఎస్పీ హెచ్చరించారు.

## రాజకీయాలకు దూరంగా ఉన్నా చిరంజీవి

చెందిన సమస్యలపై చర్చించేందుకు చిరంజీవి నిన్న మధ్యాహ్నం ఏపీ సీఎం జగన్‌తో భేటీ అయ్యారు. దీంతో చిరంజీవికి రాజ్యసభ సీటు ఇస్తున్నట్టు ప్రచారం జరిగింది.

## యస్సీ కార్పొరేషన్ ఈడి గృహంలో గోమాత సేవ



ఒంగోలు : భోగి, సంక్రాంతి పురస్కరించుకుని యస్సీ కార్పొరేషన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గృహంలో గోమాత సేవ కార్యక్రమం నిర్వహించారు. గోమాత తల్లితో సమానమని భారతదేశ సాంస్కృతి సాంప్రదాయాలలో గోమాత సేవకు విషిష్ట స్థానం ఉందని ఈడి శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. ప్రజలు, సమాజం సుభిష్టంగా ఉండాలని గోమాతను, గంగిరెద్దులను సంక్రాంతి పర్వదినాలలో హిందువు పూజిస్తారని, లోక కళ్యాణం కోసం ఇటువంటి కార్యక్రమాలు చేడం హిందు సమాజానిలో ఆనవాయితీ అని ఈడి విశ్వనాథ్ అన్నారు. కార్యక్రమాన్ని ఈడి శ్రీనివాస విశ్వనాథ్ కుటుంభ సభ్యులు శ్రీమతి శైలజ విశ్వనాథ్, డా. దైనిక, సాందీప్ నిర్వహించారు.

## పెదముషిడీవాడలో పిపిటి 10లీగ్ క్రికెట్ పోటీలను ప్రారంభించిన పల్లా, వియ్యపు



పరవాడ (విజయభాను న్యూస్) : పెదముషిడీవాడ పంచాయితీపరిధిలో గల యువత అద్వర్యంలో సంక్రాంతి సంబరాలు దృష్ట్యా పిపిటి10లీగ్ క్రికెట్ పోటీలును నిర్వహించారు, ఈ క్రికెట్ పోటీలును పెదముషిడివాడ సర్పంచ్ పల్లానాగమణి కుమారుడు పల్లా అప్పారావు, ఎంపిటిసి ఒమ్మి వెంకటరావు హజరై ఈపోటీలును ప్రారంభించారు. ఈ పోటీల్లో నాలుగుజట్లు పాల్గొన్నగా అందులో రెండు జట్లు సౌర్యలెవిల్స్ -గెల్లి కింగ్స్ పైనల్ కి చేరుకున్నాయి.అనంతరము పలువురు వక్తలు మాట్లడుతూ క్రీడలు మానశిక ఉల్లాసంతోపాటు శారీరదృడత్వాన్ని పెంపోందించుకోవడానికి ఎంతగానో తొడ్పడుతాయనీ తెలిపారు.ఈపోటీల్లో గెలిపొందిన విజేతలుకు నేడు బహుమతులు మరియు షీల్డ్స్ అందజేస్తామనీ పెదముషిడివాడయువత తెలిపారు.

## అనంతపద్మనాభస్వామి, కుంతీ మాధవస్వామిలను దర్శించుకున్న బొడ్డు అప్పలనాయుడు దంపతులు



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : పద్మనాభంలోని అనంతపద్మనాభస్వామి,కుంతీ మాధవస్వామిలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాగవంశం కార్పోరేషన్ ఛైర్మన్ బొడ్డు అప్పలకొండమ్మ, అప్పలనాయుడు దంపతులు శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో సత్కరించి వేదాశీర్వచనం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈసంధర్భంగా కృష్ణాపురం ఎంపీటీసీ సభ్యులు కె.లక్ష్మి, ఎర్నాయుడు దంపతులు నాగవంశం కార్పోరేషన్ ఛైర్మన్ దంపతులను దుస్సాలువతో ఘనంగా సత్కరించి అనంత పద్మనాభుని చిత్ర పటాన్ని బహుకరించారు. ఈసందర్భంగా నాగవంశం కార్పోరేషన్ ఛైర్మన్ దంపతులు బొడ్డు అప్పలకొండమ్మ, అప్పలనాయుడులు ఆలయంలా గోదాదేవి కల్యానోత్సవానికి వచ్చిన భక్తులందరికి, పద్మనాభం గ్రామ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తమను సత్కరించిన కృష్ణాపురం ఎంపీటీసీ సభ్యులు కె.లక్ష్మి, ఎర్నాయుడు దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు.

**CHANGE OF NAME**

I, SUNKARA DEVI (Old Name) W/o.SAMPARA CHINNA RAO, Residing at 73-12-4, NEAR SCHOOL ROAD, NARAYANAPURAM, RAJAHMUNDRY, AP Changing my name from SUNKARA DEVI (OLD NAME) to SAMPARA JAYANTHI (NEW NAME) W/o SAMPARA CHINNA RAO henceforth being called as SAMPARA JAYANTHI (NEW NAME) for all purposes.

## జల్ జీవన్ ద్వారా తాగునీటి సరఫరా



కొయ్యూరు (విజయభాను న్యూస్): కొయ్యూరు మండలం మారుమూల బూదరాళ్ల గిరిజన గ్రామాల ప్రజలకు జల్ జీవన్ పథకంలో నూతనంగా తాగు నీటి సరఫరా సౌకర్యం కల్పించారు. ఇప్పటి వరకు ఊటగెడ్డ నీటిని తాగి జీవించిన గిరిజనులకు సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ, సెక్రటరీ శ్రీనివాస్ చొరవతో శాశ్వత పరిష్కారం చూపారని సంక్రాంతి కానుకగా ఇచ్చారని గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

# సంక్రాంతి సందర్భంగా ముగ్గులు పోటీలు





మాకవరపాలెం (విజయభాను న్యూస్) : మాకవరపాలెం మండలంలో శెట్టిపాలెం శివారు వెంకన్నపాలెం (రాజుపేట)గ్రామంలో సర్పంచ్ అల్లురామునాయుడు ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు నిర్వహించడం జరిగింది. గ్రామంలో ప్రతి ఒక్కరిలో మంచి మానసిక ఉల్లాసాన్ని పొందాలని పోత్సహిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ముగ్గులు పోటీల్లో మొదటి బహుమతి కుంద్రపు వనజ, రెండువ బహుమతి దుంగల మహేశ్వరి, మూడవ బహుమతి కచ్చళ్ళ సత్యవతికి నిర్ణయించి అలాగే వారితో పాటు ముగ్గులు పోటీల్లో పాల్గన్న ప్రతి ఒక్కరికీ బహుమతులు అందజేయడం జరిగింది.

## కోడి పందాలు, పేకాటలు నిర్వహణ నిషేధం



వి మాడుగుల (విజయభాను న్యూస్) పండగలు తీర్థ మహోత్సవాలు సందర్భంగా గ్రామాలలో నిర్వహించే కోడి పందాలు, పేకాటలు నిషేధించినట్లు మాడుగుల ఎస్ ఐ పి రామారావు తెలిపారు. సంక్రాంతి తరువాత మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ దేవతలకు గ్రామస్తులు తీర్థ మహోత్సవాలు, పండగలను తప్పని సరిగా నిర్వహిస్తారు. ఇదే అదనుగా కొందరు జూదరులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కోడిపుంజుల కాళ్లకు కత్తులు కట్టి హింసాత్మకంగా పందాలు జరుపుతుంటారు. జిల్లా కలెక్టర్ మల్లికార్జున్ ఆదేశాల మేరకు కోడి పుంజుల పందాలు, పేకాటలును నిషేధించడం జరిగిందని నిబంధనలకు, చట్టానికి వ్యతిరేకంగా ఎవరైనా కోడిపందాలు, పేకాట నిర్వహిస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జైలు శిక్షతో పాటు జరిమానా కూడా విధించడం జరుగుతుందని మాడుగుల ఎస్ఐ తెలియజేశారు.



**అరకులోయ అరకువేలి మండలం పెదలబుడు పంచాయతీ పరిధిలో గల గిరి గ్రామదర్శినిలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబు. గురువారం సందర్శించారు. గిరి గ్రామదర్శినిలో భాగంగా మన గిరిజన సాంప్రదాయ అనుగుణంగా డాక్టర్ కుంభా రవిబాబు. కుటుంబం సతీసమేతంగా గిరిజన సాంప్రదాయ పద్ధతిలో వివాహం జరిపించుటకు గ్రామ పెద్దగా స్థానిక పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి. దాసు బాబు ఆధ్వర్యనా వివాహం జరిపించడం జరిగింది. దీనికి తోడు పెళ్లికూతురుగా అరకు వ్యాలీ మండల జెడ్పీటీసీ రోషిణి మరియు పెద్దలు ఎంపిటిసి ఆనంద్ ,అశోక్ మాజీ వైస్ ఎంపీపీ అమ్మన్న,చందు,ఎంపీటీసీ కుమార్ భాస్కరరావు చిన్నారావు ,వార్డు మెంబర్ ఆర్కే తదితరులు పాల్గొన్నారు.**

# జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం

**- స్మార్ట్ సిటి రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్**
**- అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్**
**- భీమిలి యూనిట్ సభ్యులకు డైరీల పంపిణీ**



భీమునిపట్నం (విజయభాను న్యూస్): జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా స్మార్ట్ సిటి రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కృషి చేస్తుందని ఎస్.సి.ఆర్.డబ్ల్యూ. ఏ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ అన్నారు.భీమిలి ప్రెస్ క్లబ్ లో గురువారం సాయంత్రం స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సర -2022 డైరీల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో కష్టాలను ఎదురొడ్డి సమాజ హితం కొరకు శ్రమించే జర్నలిస్టుల సాధకబాధల్లో భాగం అవ్వాలని సంకల్పంతో ఎస్.సి.ఆర్.డబ్ల్యూ.ఏ 2016 లో స్థాపంచబడిందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంఘాలకు అతీతంగా అసోసియేషన్ లో ఉన్న సభ్యులకు క్రమం తప్పకుండా సంక్షేమం అందిస్తున్నామని అన్నారు.ప్రస్తుత జర్నలిస్టుల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వెల్ఫేర్ కార్యక్రమాలను రూపకల్పన చేస్తున్నామని అన్నారు. ఎస్.సి.ఆర్. డబ్ల్యూ.ఏ భీమిలి యూనిట్ సభ్యులకు అసోసియేషన్ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు.అనంతరం భీమిలి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ రంగనాదం మాట్లాడుతూ ఎన్నో ఆటూ పోట్లను ఎదుర్కొంటూ అక్షర వ్యవసాయం చేసే వర్కింగ్ జర్నలిస్టులకు సంక్షేమం అందిస్తున్న బంగారు అశోక్ కుమార్ కి అభినందనలు తెలిపారు. భవిష్యత్ లో ఎస్.సి.ఆర్.డబ్ల్యూ.ఏ మరిన్ని మంచి కార్యక్రమాలు చేయాలని ఆయన ఆకాంక్షించారు.

అనంతరం భీమిలి యూనిట్ సభ్యులకు డైరీల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భీమిలి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చలపతి,ఉపాధ్యక్షులు రమణ ప్రసాద్,కోశాధికారి కిషోర్,ఎస్.సి. ఆర్.డబ్ల్యూ.ఏ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎల్లాజీ రావు, కార్యవర్గ సభ్యులు ఎమ్.పి.ఏ రాజు సభ్యులు పాల్గొన్నారు.

## పిల్లలు, పెద్దలు సందడిగా ఉండే ఏకైక పండుగ సంక్రాంతి

### సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న గంకల కవిత అప్పారావు



కంచరపాలెం(విజయభాను న్యూస్):: గ్రామీణ ప్రాంతాలను తలపించేలా సంక్రాంతి సంబరాలను బాపూజీ నగర్ లో జరుపుకోవడం సంతోషకరమని 48వ వార్డు కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు అన్నారు. సంక్రాంతి సంబరాలు విశాఖ ఉత్తర నియోజక వర్గం 48వ వార్డులో బాపూజీ నగర్ లో భోగి రోజు శుక్రవారం నాడు మొదలు అయ్యాయి.ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా 48వ వార్డ్ కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు దంపతులు పాల్గొని సంక్రాంతి సంబ రాలను భోగి మంటతో మొదలు పెట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భోగి పండుగ అనునది ఆంధ్రులు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ. ఆంధ్రులు పెద్ద పండుగగా జరుపుకునే మూడు రోజుల సంక్రాంతి పండుగలో మొదటిరోజును భోగి అని,చలి వాతావరణాన్ని తట్టుకునేందుకు ప్రజలు సెగ కోసం భగ భగ మండే చలి మంటలు వేసుకునేవారు, ఉత్తరాయణం ముందురోజుకి చలి విపరీతంగా పెరగడం ఈ చలిని తట్టుకునేందుకు భగ భగ మండే మంటలు అందరు వేయటం వలన ఈ రోజుకు భోగి అనే పేరు వచ్చిందని అన్నారు. రోజు రోజుకు అంతరించిపోతున్న మన ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు.చిన్న నాటి నుంచే పిల్లలకు పండగలు,సంస్కృతి, సంప్రదాయాలను,వాటి విశిష్టతలను తెలియ జేయాలని అన్నారు. కాలనీలో రంగ వల్లులు, గొబ్బెమలు, పిండి వంటలు తదితర అంశాలపై సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.

ముగ్గుల పోటీలు నిర్వహించి పోటీలలో గెలిచిన విజేతలకు గంకల చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రజలు,గంకల అభి మానులు పాల్గొన్నారు.

## విద్యార్థినుల ప్రాజెక్టులు అభినందనీయం



గాజువాక : (విజయభాను న్యూస్) : వివిధ సామాజిక అంశాలపై, సమకాలీన విషయాలపై విద్యార్థినులు తయారు చేసిన ప్రాజెక్టులు అభినందనీయం అని జాతీయ సేవా పథక జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు.స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో శుక్రవారం విద్యార్థినులు తయారు చేసిన ప్రాజెక్టులను ఆమె పరీక్షించి, సంతృప్తిని వ్యక్తం చేశారు.సృజనాత్మక శక్తిని ఈ ప్రాజెక్టులు పెంచుతాయని అన్నారు.భారత రాష్ట్రపతులు, ప్రధానులు, భారత రాజ్యాగం, వివిధ రాష్ట్రాల వివరాలు తదితర అంశాలపై విద్యార్థినులు ప్రాజెక్టులను, చార్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వై.అనసూయా దేవి, వివిధ క్లాసుల విధ్యార్థినులు పాల్గొన్నారు.

# కళాకారులును ప్రోత్సహించండి

**- సొంత నిధులతో డాన్స్ దుస్తులను అందజేసిన వైస్ సర్పంచ్ అలమండ**
**- నరేష్ ను ఘనంగా సత్కరించిన స్పైసీ గైసు డ్యాన్స్ టీమ్**



పరవాడ (విజయభాను న్యూస్): నృత్యకళాకారులును ప్రోత్సవించాలానీ పెదముషిడివాడ వైస్ సర్పంచ్ అలమండ నారాయణరావు (నరేష్) కోరారు. శుక్రవారం అయన వెదులనరవలో గల స్పైసీ అబ్బాయిలు డ్యాన్స్ సభ్యు లుకు తమ సొంత నిధులు ఇరవై ఐదువేలు వెచ్చించి కోనుగోలు చేసిన డ్యాన్స్ దుస్తులును నృత్యకళాకారులుకు అందజేసారు. ఈసందర్భంగా అయన మాట్లడుతూ నృత్యకళాకారులును ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలానీ అన్నారు. కనుమరుగు అవుతున్న నృత్యకళలును కాపాడాలానీ కోరారు.వెదులనరవలో గల ఈడ్యాన్స్ టీమ్ సభ్యులు డ్యాన్స్ లో నెంబర్ ఒన్ అని అన్నారు.ఇటువంటి డ్యాన్స్ సభ్యులుకు ఇవేంటులు ద్వారా అదుకోవాలానీ కోరారు. స్పైస్ అబ్బాయిలు డ్యాన్స్ సభ్యులు మాట్లడుతూ వైస్ సర్పంచ్ అలమండనారాయణరావు సేవలు అభినందనీయమనీ కొనియాడారు.అనంతరము పెదముషిడివాడ వైస్ సర్పంచ్ అలమండ నారాయణరావు (నరేష్ )నుస్పైసీ గైసు డ్యాన్స్ టీమ్ సభ్యులు దుశాలువాతో ఘనంగా సత్కరించారు.ఈకార్యక్రమంలో దన్ రాజ్ ,వేణు,శ్రీను మరియు డ్యాన్స్ కమిటి సభ్యులు తథితర్లు పాల్గోన్నారు.

## వేణుగోపాల స్వామి గా సింహాద్రి నాధుడు



సింహాచలం (విజయ భాను న్యూస్) : శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానం సింహాచలం స్వామి సన్నిధానంలో ధను ర్మాస ఉత్స వాలు పురస్క రించుకుని 30వ రోజున సాయం సంధ్యా సమ యాన ప్రకృతి పలక రించు వేళ సమస్త భక్త హృదయ నివాసుడు సింహాద్రి శిఖరాన వెలసిన షోడశ కళాప్రపూర్ణుడు శ్రీ సింహాద్రి నాథుడు ఈ రోజున సంధ్యా కాలంలో శ్రీ వేణుగోపాల స్వామిగా అలంకృతుడై ఉభయ దేవేరులతో పుర వీధుల్లో నడయాడి రంగనాథుడై గోదా దేవి భక్తికి మెచ్చి ఆమెని పరిణయమాడ దలచిన వేళ అర్చక స్వాములు వయ్యారి నడకలతో శ్రీ రంగనాథ గోదాదేవిల కళ్యాణ సూచిక ఎదుర్కోలు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిం చుకుని ఊరే గింపుగా కళ్యాణ మండపమునకు తోడ్కొని వచ్చి స్వామిని ముత్యాల మండపమున వేంచేపు చేసి పండిత భక్తజన సందోహముల నడుమ శ్రీగోదా రంగ నాధుల కళ్యాణము అత్యంత వైభవముగా నిర్వహించడమైనది. తదుపరి అధ్యయన ఉత్స వా లలో భాగంగా 2వ రోజున వేద ఇతిహాస పురాణ పారాయణలు స్వామికి విన్నపం చేయడం జరిగినది.

# కిసాన్ చేయూత లబ్ధిదారులకు రుణాలు



వి మాడుగుల (విజయభాను న్యూస్) : మండలంలోని అర్హులైన చేయూత లబ్ధిదారులు అందరికీ కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాల మంజూరుకు దరఖాస్తులు చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ ఏరియా సహాయ సంచాలకులు సంచాలకులు వి చిట్టి నాయుడు తెలిపారు. గురువారం ఆయన మేజర్ పంచాయతీ కేజే పురం గ్రామం పశువైద్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేయూత పథకం లోని అర్హులైన లబ్ధిదారులు అందరూ రుణాల కోసం బ్యాంకుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం పాడి పశువులకు పంపిణీ చేస్తున్న సంపూర్ణ మిశ్రమ దానను రైతులు అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పశువైద్యాధికారి ఫణీంద్ర సిబ్బంది రమేష్, గోవిందా తదితరులు పాల్గొన్నారు.

**IN THE HONOURABLE COURT OF THE II ADDITIONAL CHIEF METROPOLITAN MAGISTRATE AT VISAKHAPATNAM**
**DVC.84/2021**

Between :
1. Jagannadha Sheela
2. Jagannadha Aravind
3. Jagannadha Ananya
(Complainants 2&3 are being minors represented by their mother/ natural guardian i.e. 1st complainant herein) ...Complainants

And:
Ishram Mani Prasad ... Accused

**SUMMONS**

To,
**Respondent:**
Ishram Mani Prasad, S/o late Samuel, Aged 55 Years,
residing at IDSE, Director (Plg), Head, Quarters, CE (Airforce) Nagpur, Vasusena Nagar, Nagapur-440 007. Maharashtra.

Please take notice that the above named plaintiff has instituted the above suit against respondent for protection order under scetion 18 of the Act from him and to pay maintenance of **Rs.1,00,000/-** besides to pay **Rs.20,00,000/-** towards mental toture and harassment and for other reliefs and the same stands posted to **31-01-2022** for your appearance on that day at **10-30 AM.** you should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, exparte. (As per the orders of the Honourable Court)

**Smt.INDANI DEVI**
**Advocate for plaintiff**

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM**
**O.S.218/2019**

Between :
Sri Hanumanthu Venkata Ramana Murthy ... Plaintiff
And:
Sri Pusapati Lakshmi Narasimha Raju ... Defendant

To,
Sri Pusapati Lakshmi Narasimha Raju,
S/o. late Jogi Jagannadha Raju, Hindu, aged about 75 Years,
R/o. Jonnavalasa Village,Vizianagaram Mandal,
Vizianagaram District.

**PUBLIC NOTICE**

Please take notice that the Honourable the principal junior civil judge at Bheemunipatnam directed you in the above suit O.S.No.218/2019 for your appearance on **19-01-2022** you may appear in person or through an advocate on **19-01-2022 at 10.30 A.M.,** before the Honourable the principal junior civil judge at Bheemunipatnam or otherwise the above matter was decided by the Honourable Court in your absence.

**R.V.K.NAIDU**
**Advocate for Plaintiff**
**D.No.29-14-45, Lalitha Colony,**
**Dabagardens,**
**Visakhapatnam.**
**CELL: 9849121168**

# పేదలకు చీరల పంపిణీ



గాజువాక : (విజయభాను న్యూస్ ): అమ్మ చారిటబుల్ సంస్థ ఆద్వర్యంలో భోగి,సంక్రాంతి సందర్భంగా పేదలకు చీరలు దుప్పట్లు నిత్యవసర సరకులను పేదలకు చీరలు దుప్పట్లను గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి ,బీజేపీ గాజువాక కోర్డినేటర్ కే.ఎన్.ఆర్ లు పంపిణీ చేసారు. గాజువాక హైస్కూల్ రోడ్డులో అమ్మ చారిటబుల్ సంస్థ ప్రతినిధులు బాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి గౌరవ అతిధిగా బీజేపి గాజువాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు పల్లా చినతల్లి పాల్గొన్నారు.

ఈ సందర్బంగా అతిదులు మాట్లాడుతూ పండగ రోజు నిస్వార్థంగా పేదలకు సహాయం చేసిన సంస్థ ప్రతినిధులైన భాస్కర్ అయ్యలనాయుడు బాటా శ్రీను లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అప్పలరాజు దేవి సాంబమూర్తి ,రాజా తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## ఏమిటీ వివక్ష

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్షత ప్రదర్శించడం చాలా అన్యాయం. రాష్ట్ర ప్రభుత్వం పదే పదే చెబుతున్న వికేంద్రీకరణకు సచివాలయాలు తొలి అడుగు వంటివి. క్షేత్ర స్థాయిలో ప్రజానీకానికి అత్యంత సన్నిహితంగా వ్యవహరించే సచివాలయ కార్యదర్శులు, ఇతర సిబ్బందిని సక్రమంగా వినియోగించుకుంటే పాలనాపరంగా ఎన్నో అద్భుతాలు చేయడానికి అవకాశం ఉంది. కరోనా కష్టకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాదిమంది ప్రజానీకానికి సంక్షేమ ఫలాలు సక్రమంగా అందాయంటే దానికి కారణం గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థే అన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ఇతర పథకాల అమలు విషయంలోనూ సచివాలయాలు అంతే క్రియాశీలంగా పనిచేస్తున్నాయి. దాదాపుగా రెండేళ్ల క్రితం ఆవిర్భవించిన ఈ వ్యవస్థ ఇప్పటికే జనజీవితంలో భాగమైపోయింది. ఇంత కీలకమైన ఈ వ్యవస్థలో సమస్యలు తలెత్తితే వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. కానీ దానికి భిన్నంగా వ్యవహరించడంతో తమను ఆరవ వేలుగా చూస్తోందన్న అభిప్రాయం సచివాలయ ఉద్యోగుల్లో వ్యక్తమవుతోంది. తమ సమస్యల పట్ల ప్రభుత్వం ఉదాశీనంగా వ్యవహరిస్తోందన్న భావన వారిలో బలపడుతోంది.

సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు అక్టోబర్ 2021 నాటికి రెండు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న వారి ప్రొబేషన్ డిక్లేర్ చేసి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు పేస్కేళ్లు అమలు చేయాల్సి ఉంది. సచివాలయ ఉద్యోగుల్లో ఉన్నత చదువులు చదివిన వారున్నారు. సొంత ఊరిలో ప్రభుత్వ ఉద్యోగమని చెప్పడంతో సాఫ్ట్‌వేర్ పోస్టులను కూడా వదిలివేసి చేరిన వారున్నారు. వీరందరికి ప్రభుత్వ ఉద్యోగంపై గంపెడాశలు. కానీ, నిర్దేశించిన తేదీ గడిచిపోయినా ప్రభుత్వం ఈ దిశలో చర్యలు తీసుకోకపోవడంతో పాటు వినతి పత్రాలు ఇచ్చి వేడుకున్నా స్పందించలేదు. తాజాగా పిఆర్‌సి ప్రకటించిన సందర్భంలోనూ విస్మరించడంతో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఆందోళన బాట పట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు 1.30 లక్షల మందికి పైగా ఉన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న వీరికి పిఆర్‌సిపై జరిగిన చర్చల్లో భాగస్వామ్యం ఎందుకు ఇవ్వలేదు? వీరికన్నా తక్కువ సంఖ్యలో ఉద్యోగులు ఉన్న ఎన్నో సంఘాలకు పిఆర్‌సి చర్చల్లో ప్రాధాన్యత ఇచ్చి వీరిని మాత్రం ఎందుకు విస్మరించాలి? వీరి ప్రమేయం లేకుండా నిర్ణయాలు తీసుకుని వాటికి కట్టుబడి ఉండాలని చెప్పడం ఎంతవరకు సబబు? ఇప్పటి వరకు ఉన్న నాలుగు గ్రేడ్‌లలో కాకుండా సచివాలయ ఉద్యోగుల కోసం కొత్తగా ఐదవ గ్రేడ్‌ను సృష్టించి, మాస్టర్ స్కేల్‌లో కనీస వేతన స్థాయికన్నా చాలా దిగువ స్థాయికి వీరి వేతనాలను కుదించడాన్ని ఏమనాలి? ఇప్పుడిస్తున్న 15 వేల రూపాయల నామమాత్రపు వేతనం చాలడం లేదు మొర్రో అని ఒకవైపు మొత్తుకుంటూ ఉంటే, కొంచెం అటు ఇటూగా ఆ మొత్తాన్నే నిర్ధారించడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? దీనిపై ఉద్యోగులతో చర్చించారా? ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్న నాలుగు గ్రేడ్లలో ఏదో ఒక గ్రేడ్‌లో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను నియమించడానికి బదులు, ఇలా అయిదో గ్రేడ్ సృష్టించడం వారి విధుల స్థాయిని, ప్రాధాన్యతను చిన్నచూపు చూడటమే. పైగా మరొక స్థాయిని రంగంలోకి తీసుకురావడం ఉద్యోగులలో చీలికలకు దారి తీస్తుంది. కనీస వేతన స్థాయిని పెంచే బదులు కుదించడం మొత్తంగానే ఉద్యోగుల ప్రయోజనాలను దెబ్బతీస్తుంది.వాట్సప్ గ్రూపుల్లోంచి బయటకు వచ్చేసినా, నిరసనలకు దిగినా దానివెనుక ఉన్న ఆందోళనను అర్థం చేసుకోవడం మాని విధులకు హాజరు కాలేదని పేర్కొంటూ ఆందోళన చేసిన వారి ఒక్కరోజు జీతాన్ని కోత పెట్టాలని ప్రభుత్వం ఆదేశించినట్లు సమాచారం వస్తోంది. ఇది ఎంత మాత్రం సబబు కాదు. మరోవైపు ఉన్నతస్థాయి అధికారులూ సచివాలయ ఉద్యోగులపై బెదిరింపులకు దిగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఈ తరహా చర్యలను వెనువెంటనే నిలిపివేయాలి. ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగంగా గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులతో తక్షణం సంప్రదింపులు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలి.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు





భీమునిపట్నం (విజయభాను న్యూస్) : స్వామ్య గిరి పై శ్రీ లక్ష్మి నరింహస్వామి దేవాలయం లో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం రెండు గంటల నుండి స్వామి వారికి విశేష పూజ అభిషేకాలు ఆలయ వంశపారంపర్య అర్చకులు రొంపిచర్ల సింగరా చార్యాలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్య లో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ, స్వామి వారి ఆశీష్షులు అందజేశారు. అలాగే భీమిలి- తగరపువలస రోడ్ లో ఉన్న ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఉదయం 5 .గం.నుండి స్వామి వారి ఉత్తరద్వార దర్శనం అత్యంత వైభవేపేతంగా భక్తులు దర్శించుకున్నారు.విశేష పూజ అనంతరం భక్తులకు ప్రసాద వితరణ, అందజేశారు. భక్తులుకోవిడ్ 19 నిబంధనలు పాటిస్తూ స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీస్ కలిగొట్ల సూర్యనారాయణ మూర్తి, కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి, కలిగొట్ల వెంకట భానోజిరావు, కలిగొట్ల శ్రీనివాసరావు, మరియు ఆలయ అర్చకులు పురాణం శేషాచార్యులు, మనోజ్, విష్ణు,వి తాతాజీ, మూర్తి మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు. అలాగే స్థానిక కృష్ణా కాలనీ వెంకటగిరి క్షేత్రం సాగర తిరుమల పై గల కళ్యాణ వెంకటేశ్వర ఆలయంలో ఆలయ ప్రధాన పూజారి జి.అప్పలాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.శ్రీ స్వామివారు "వజ్ర కవచ అలంకరణతో" ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, రెండవ వార్డ్ కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి,కమిటీ సభ్యులు జి.సన్యాసి రావు ,రేలంగి పెదబాబు ,ఆదిమూలం.నాగరాజు, కె.ముత్యాలరావు, గాడు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## సిహెచ్ పి ఉద్యోగుల పనితీరు అభినందనీయం ఎన్టీపిసిసిజిఎం దివాకర్ కౌశిక్



పరవాడ (విజయభాను న్యూస్) : సింహాద్రి సిహెచ్‌పి డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు అభివృద్ధి చేసిన మెడిసిన్ ప్లాంట్‌లతో కూడిన అందమైన గ్రీన్ పార్క్ "మకర సంక్రాంతి" నాడుజిసి చౌక్-జిఎం(ఓ&ఎం) సమక్షంలో చీఫ్ జనరల్ మేనేజర్ దివాకర్ కౌశిక్ ప్రారంభించారు. కోవిడ్ నిబంధనలను పాటించడం ద్వారా హెఒడిలు. గ్రీన్ పార్కును సిహెచ్‌పి డిపార్ట్‌మెంట్ కాంట్రాక్ట్ ఉద్యోగులు అభివృద్ధి చేశారు.పని ప్రదేశంలో సానుకూల ప్రకంపనలను వ్యాప్తి చేయడానికి, పార్క్ మధ్యలో 15 అడుగుల ఎత్తైన మానవ విగ్రహం ఏర్పాటు చేయబడింది. మానవత్వం యొక్క సారాంశాన్ని సంగ్రహించే విధంగా ఈ దివ్య మానవ విగ్రహాన్ని సిహెచ్ పి వర్క్‌షాప్‌లో అందుబాటులో ఉన్న మిగులు/స్క్రాప్ ఇనుప రాడ్‌లతో కాంట్రాక్ట్ ఉద్యోగులు తయారు చేశారు.సిజిఎం సింహాద్రి ప్రసంగిస్తూ సిహెచ్‌పి ఉద్యోగుల నిరంతర నూతన కార్యక్రమాలతో పని తీరును అభినందించారు. అలాగే సింహాద్రిని పచ్చగా, పరిశుభ్రంగా ఉంచడంలో ఉద్యోగుల వినూత్న ఆలోచనలను కొనియాడారు.

## పంచాంగం

మాసం : మార్గశిర; తిథి : త్రయోదశి రా.12.34; మృగశిర రా.11.29; వర్జము లేదు

శనివారం 15-01-2022

a **మేషం** : విలువైన వస్తువుల కొనుగోళ్ళ నిమిత్తం ధనం బాగా ఖర్చు చేస్తారు. ఆస్తుల క్రయ విక్రయాలకు సంబంధించి అగ్రిమెంట్లు వాయిదా వేసు కోవాల్సి వస్తుంది. వాహనం ఇతరులకు ఇచ్చే విషయంలో లౌక్యంగా వ్యవహరించండి. బంధువుల రాక కొంత అసౌకర్యం కలిగిస్తుంది. b **వృషభం** :కుటుంబ విషయాలపై దృష్టి సారిస్తారు. మీ యత్నాలు గుంభనంగా సాగించాలి. ఇంటా ఒయటా మీ మాట చెల్లుబాటు కాగలదు. కొబ్బరి, పండ్లు, పువ్వులు, చిరు వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. ఓర్పుతో సర్దుకు పోవ టానికి యత్నించండి. బంధువులు, సోదరుల మధ్య ఆత్మీయతలు నెలకొంటారు. c **మిథునం** : బ్యాంకు డిపాజిట్లు దీర్ఘకాలిక పెట్టుబడులు అనుకూలం. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. స్థిర చరాస్తుల విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు. కిట్టని వారు మిమ్ములను తప్పు దారి పట్టించేందుకు యత్నిస్తారు. విద్యార్థినులకు ప్రేమ వ్యవహారాల్లో చుక్కెదురవుతుంది. d **కర్కాటకం** : ఆర్థిక లావాదేవీలు, వ్యవహార ఒప్పందాల్లో జాగ్రత్త అవసరం. పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. బంధువులతో తగాదాలు ఒత్తిడి తప్పవు. ఒక స్థిరాస్తి కొనుగోలుకు అడ్డంకులు తొలగిపోగలవు. వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. e **సింహం** : తలపెట్టిన కార్యక్రమాలు ఆలస్యంగా సాగుతాయి. ఉద్యోగస్థులు సమర్థవంతంగా పనిచేసి అధికారులను మెప్పిస్తారు. విద్యార్థునలు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవహారాలు మీరు కోరుకున్నట్లుగానే వాయిదా పడతాయి. నిరుద్యోగులు వచ్చిన అవకాశాన్ని తక్షణం వినియోగించుకోవాలి. f **కన్య** : పెద్దలుగా మీ బాధ్యతలు నిర్వహిస్తారు. సభలు, సమావేశాల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. ఎప్పటి నుంచి వాయిదా పడుతున్న పనులు పునఃప్రారంభ మవుతాయి. హామీలు, చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు వాయిదా వేయాల్సి వస్తుంది. g **తుల** : కళల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఇచ్చిపుచ్చుకొనే వ్యవహారాలు, రిజిస్ట్రేషన్లు అనుకూలిస్తాయి. ఉద్యోగస్తులకు బరువు బాధ్యతలు అధికం కావడంతో శ్రమాధిక్యత తప్పదు. ఆలయ సందర్శనాల్లో ఇబ్బందులు తప్పవు. ఏకాంతం కోసం చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి.తగు ప్రోత్సాహం లభిస్తుంది.

## కనుల పండువగా ఉత్తరద్వార దర్శనం





అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం లో ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి పర్వదిన వేడుకలు రత్నగిరిపై గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి.ప్రత్యేక మండపంలో శేషపాన్పుపై పవళించిన విష్ణుమూర్తిగా సత్యదేవుడు,లక్ష్మీదేవిగా అమ్మవారు దర్శనమిచ్చి భక్తులను కనువిందు చేశారు. పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన వేలాది మంది భక్తులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉత్తర ద్వారం ద్వారా స్వామి,అమ్మవార్లను దర్శించి తరించారు. తెల్లవారుజామున ఐదు గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. స్వామివారి ప్రధానాలయంలోని ప్రత్యేక మండపంలో స్వర్ణభరిత పుష్పాలంకరణతో శోభిల్లుతున్న మండపంలో విష్ణుమూర్తి అవతారంలో ఉన్న సత్యదేవుడు,లక్ష్మీదేవి అవతారంలో గల సత్యవతీదేవి అమ్మవారికి గురువారం తెల్లవారుజామున నాలుగు గంటలకు పండితులు ప్రత్యేక పూజలు చేశారు.ముందుగా శ్రీ స్వామి, అమ్మవార్లను ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత.ప్రసాద్, రాజమహేంద్రవరం ఆర్.జే.సి, దేవస్థానం ఇంచార్జి ఈవో సురేష్ బాబు,ఏసి రమేష్ బాబు,ఎం.కె.టి.వి.ప్రసాద్,పిఆర్వో కొండలరావు స్వామి వారిని దర్శించుకున్నారు. తెల్లవారుజామున ఐదు గంటల నుంచి ఉత్తర ద్వారం ద్వారా భక్తులను దర్శనానికి అనుమతించారు. గర్భాలయంలోని సత్యదేవుడు, అమ్మవార్లను తిలకించి దక్షణ ద్వారం ద్వారా ఆలయం వెలుపలకు వచ్చే ఏర్పాటు చేశారు. ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉదయం పది గంటలకు సత్యదేవుడు, అమ్మవార్లను స్వామివారి ఆలయం నుంచి ఊరేగింపుగా తీసుకువచ్చి వెండి రథంపై ఆశీనులు గావించి పండితులు ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితుల మంత్రోచ్చారణ, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి రథం ఊరేగింపు ప్రారంభమైంది.సత్యదేవుని ఆలయం చుట్టూ మూడుసార్లు ఊరేగించారు. దేవస్థానం ఇన్చార్జి ఈవో సురేష్ బాబు,ఏసి రమేష్ బాబు, ఎం.కె.టి.వి.ప్రసాద్, దేవస్థానం అధికారులు,సిబ్బంది, గ్రామస్థులు,భక్తులు వెండి రథం లాగి శ్రీ స్వామి,అమ్మవార్లను దర్శించుకున్నారు.


## గిరిజన మహిళ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



పాడేరు (విజయభాను న్యూస్) : అఖిల భారత మహిళా ఎ.ఐ డి.డబ్ల్యు. ఎ. అనుబంధ గిరిజన మహిళ సంఘం 2022 పాడేరు లో గిరిజన మహిళ సంఘం అధ్యక్ష,కార్యదర్సులు సొంటేన హైమావతి, సూడిపల్లి లక్ష్మీ ప్రమీల ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులు గా హెల్త్ సూపర్ వైజర్(మినుములురు) కాంబిడి.సుబ్రమణ్యం, హుకుంపేట వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు, ఆశవర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు వై మంగమ్మ లు హాజరై నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు మాట్లాడుతూ సమాజంలో, జనాభాలో సగ భాగం మహిళలు ఉన్న,అవకాశాల్లో ఆమేరకు న్యాయం జరగటం లేదు. రోజురోజుకు మహిళ ల పై దాడులు జరుగుతున్నాయి.నిర్భయ,దిశా వంటి చట్టాలు ఉన్న మహిళలు,బాలికల పై ఘోరదాడులు జరుగుతూనే ఉన్నాయి .చట్టాలు చేసిన అమలులో వైఫల్యం జరుగుతోంది.ఇప్పటికి మహిళ రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ లో పాస్ కావటం లేదంటే మహిళల పై పాలకుల కు ఏపాటి ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు.గిరిజన మహిళ సంఘం జిల్లా అధ్యక్షురాలు సొంటేన హైమావతి మాట్లాడుతూ మహిళ సమానత్వం,సమాన హక్కులు,రిజర్వేషన్లు, ఉద్యోగ,ఉపాది అవకాశాలు కోసం గిరిజన మహిళ సంఘం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోసుందరరావు,శంకర్ రావు,సింహాచలం,లోకేష్ పాల్గొన్నారు.

## సంపదలను ప్రసాదించే శివుడు

సంకీర్తన



జీవితాన్ని ఆర్థిక పరిస్థితి ఎంతగానో ప్రభావితం చేస్తుంది. అన్ని ఆనందాలు .. సంతోషాలు ఆర్థిక పరిస్థితితో ముడిపడిలేకపోయినా, అది చూపించే ప్రభావం ఎక్కువగానే ఉంటుంది. అవసరాలు .. ఆపదల బారినుంచి బయటపడటానికి ఆర్థిక పరిస్థితి బాగా ఉండవలసిందే. అలాంటి పరిస్థితుల్లో ఆయురారోగ్యాలతో పాటు ప్రతి ఒక్కరూ సంపదలను కూడా భగవంతుడిని కోరుతుంటారు.

ఇలా సంపదలను పొందాలనుకున్నవాళ్లు, పరమశివుడిని పూజించడం వలన ఫలితం ఉంటుందని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. సోమవారం పరమ శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు. ఈ రోజున స్వామివారిని మారేడు దళాలతోను .. శంఖు పుష్పాలతోను పూజించడం వలన, సంపదలు చేకూరుతాయని ఆధ్యాత్మిక గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి. అందువలన ఆర్థికపరమైన ఇబ్బందుల నుంచి బయటపడాలనుకునేవాళ్లు, సదాశివుడిని ఈ రీతిగా పూజించి ఆయన అనుగ్రహాన్ని పొందవచ్చు.

### ఆపదలు తొలగించే అమ్మవారు

శక్తి స్వరూపిణి అయిన అమ్మవారు ఏ రూపంలో వున్నా .. ఏ పేరుతో కొలవబడుతూ వున్నా అమ్మ ప్రేమతో అనుగ్రహిస్తూనే ఉంటుంది. అందువల్లనే అమ్మవారి ఆలయాలు ఎక్కడ వున్నా భక్తులతో నిత్యం సందడిగా కనిపిస్తూనే ఉంటాయి. అమ్మవారిని పూజించడం వలన సౌభాగ్యం నిలుస్తుందని .. సంపదలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తుంటారు.

ఇక అమ్మవారు ఆవిర్భవించిన 'అష్టమి' తిథి రోజున ఆ తల్లిని పూజించడం మరింత మంచిదని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. అష్టమి రోజున అమ్మవారిని పూజించడం వలన .. పారాయణం చేయడం వలన .. ఆ రోజున 8 రకాల వంటకాలు నైవేద్యంగా సమర్పించడం వలన విశేషమైన ఫలితాలు కలుగుతాయి. ముఖ్యంగా అనారోగ్యాలు .. ఆపదలు దరిచేరవు. జీవితాన్ని అనారోగ్యాలు .. ఆపదలు అతలాకుతలం చేస్తుంటాయి. అందువలన అలాంటి గండాల బారిన పడకుండా అష్టమి రోజున అమ్మవారిని ఆరాధిస్తూ ఉండాలి.



# అల్పాహారం అవసరమే!

అల్పాహారమే కదా అని మనం తరచు నిర్లక్ష్యం చేస్తుంటాం. సమయం లేకపోవడం సాకుగా చూపుతూ చాలామంది ఉదయం పూట ఏమీ తినకుండా హడావిడిగా పనిలో పడుతుంటారు. రాత్రి నుంచి ఉపవాసం ఉంటూ మరుసటి రోజు మధ్యాహ్నం వరకు దాదాపు 15 గంటలకు పైగా కడుపు మాడ్చేస్తుంటారు. కొన్ని రోజులకు ఊరికే అలసిపోతుంటారు. మరికొన్ని రోజులకు రక్తహీనత. ఇలా ఆరోగ్య సమస్యలు మొదలవుతాయి. పనిమీద ఆసక్తి తగ్గిపోవడం, చిరాకు పెరగడం వంటి మానసిక సమస్యలు కూడా వస్తుంటాయి. కారణం.. శరీరానికి అవసరమైన పోషకాలు లోపించడం. ఈ పోషకాలు లోపించడానికి మూలం ఉదయం పూట ఆహారం తీసుకోకపోవడమే ప్రధాన కారణమని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ అధ్యయనంలో వెల్లడైంది.

**శక్తి అందాలంటే...**

మన శరీరం రోజువారీ పనులు చేయాలంటే అందుకు తగినంత శక్తి కావాలి. ఆ శక్తిని అందించేది ఆహారం. మనం తీసుకున్న ఆహారం నాలుగు గంటల్లోగా జీర్ణం అయిపోతుంది. కాబట్టి మనం ప్రతి నాలుగు గంటలకు ఒకసారి ఏదో ఒకటి తినాలి అంటారు. ఆరుగంటల సమయం గడిచిపోయినా మనం ఎటువంటి ఆహారమూ తీసుకోకపోతే శరీరానికి అవసరమైన శక్తి అందదు. సాధారణంగా మనం రాత్రిపూట ఆరుగంటల నుంచి 8 గంటల వరకు నిద్రపోతాం. ఆ తరువాత మనం లేచి రెడీ అయ్యేసరికి మరో గంట, రెండు గంటల సమయం పడుతుంది. అప్పుడు కూడా ఏమీ తినకుండా మధ్యాహ్న భోజనం వరకు వేచివుండడమంటే పొట్టలో మంట పెట్టడమే అవుతుంది. దానివల్ల రకరకాల గ్యాస్ట్రిక్ సమస్యలు వస్తాయి.

**Breakfast-family**

అందుకే ఉదయాన్నే నిద్ర లేచిన తరువాత మనం తీసుకునే మొట్టమొదటి ఆహారం అల్పాహారం. దీన్నే బ్రేక్‌ఫాస్ట్ అంటాం. అంటే ఉపవాసాన్ని విడవడం. రాత్రి సమయంలో మనం ఎలాంటి ఆహారం తీసుకోం కాబట్టి అది ఒకరకంగా అది ఉపవాసం లాంటిదే కదా. అందుకే అల్పాహారం బ్రేక్‌ఫాస్ట్ అయింది. సుదీర్ఘ సమయం పాటు ఎలాంటి ఆహారం తీసుకోకపోవడం వల్ల శరీరంలో లోపించిన కీలకమైన పోషకపదార్థాలను ఈ అల్పాహారమే భర్తీ చేయాల్సి ఉంటుంది.

**మెదడుకు మేత**

ఈ అల్పాహారం ఎంత ముఖ్యమైనదో మనం గుర్తించడం లేదు. పిల్లలు, కౌమారంలో ఉన్నవాళ్లు ఇంకా పెరిగేదశలో ఉంటారు. వీరి పెరుగుదల చక్కగా ఉండాలంటే ఉదయం పూట తీసుకునే అల్పాహారం అత్యవసరం. అది కూడా మంచి పోషక పదార్థాలు కలిగి ఉండాలి. ప్రతిరోజూ క్రమం తప్పకుండా తీసుకోవాలి. టీనేజ్‌లో ఉన్న పిల్లల్లో బరువు, ఎత్తు ఒక దశలో ఒక్కసారిగా పెరుగుతాయి. ఇది సక్రమంగా జరగాలంటే అల్పాహారం కీలకమైనది. పిల్లలు శారీరకంగా, మానసికంగా అన్ని రకాలుగా అభివృద్ధి చెందడానికి ఇదే పునాది. మెదడు చురుగ్గా ఉండాలంటే ఉదయాన్నే అల్పాహారం తీసుకోవడం తప్పనిసరి అని అధ్యయనాలు చెబుతున్నాయి.

ఆకలితో స్కూల్‌కి వెళ్లే పిల్లలు చదువుపై ధ్యాస పెట్టలేరు. మనం అవసరమైనంత ఆహారం తీసుకోకపోతే అది మన ఆలోచనా సామర్థ్యం పైన ప్రభావం చూపుతుందని పలు పరిశోధనల్లో వెల్లడైంది. ఈ అధ్యయనంలో భాగంగా పిల్లల మెదడు చురుకుదనానికి పెట్టే పరీక్షల్లో ఉదయంపూట అల్పాహారం తీసుకోని పిల్లలు ఎక్కువ తప్పులు చేయగా, అలవాటుగా అల్పాహారం తీసుకునేవాళ్లు అందులో బాగా రాణించారు.

పిల్లల ఆలోచనాశక్తి, గ్రహణశక్తి లాంటివి పెరగాలంటే అల్పాహారం తప్పనిసరి.




# మైగ్రేన్‌కు చెక్ పెట్టండిలా



మహిళల్లో ఒత్తిడి శాతం పెరిగిపోయి అది క్రమంగా మైగ్రేన్ తలనొప్పిగా తయారయ్యే ప్రమాదం లేకపోలేదని వైద్యులు చెబుతున్నారు. ఇప్పుడు అటువంటి మైగ్రేన్ తలనొప్పికి విరుగుడుగా ఆకుప చ్చని యాపిల్స్ మార్కెట్లో లభ్యమవుతున్నాయి. వీటిని తింటే మైగ్రేన్ తలనొప్పిని దూరం చేయవచ్చని వైద్యు లు చెబుతున్నారు.చిట్స్ కట్టాలి, ఎల్‌ఐసీ పాలసీలు కట్టాలి, పిల్లల స్కూలు ఫీజులు కట్టాలి.వీటన్నింటినీ ఆ వచ్చి న డబ్బుతోనే సరిపెట్టాలి. ఇంకా అవకాశం ఉంటే వీటిల్లోనే సేవ్ చేసి భర్త అవసరాలకి సర్దుబాటు చేయాలి. ఒక పక్క ఇన్ని పనులు ఒంటిచేత్తో చేస్తూనే మరో పక్క తన ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూ ఇంటిల్లిపాది బట్ట లు, అంట్లు తానే చేయాల్సివస్తోంది. మరి ఇన్ని సమస్యలను నెట్టుకొస్తున్న మహిళల్లో ఒత్తిడి శాతం పెరిగి పోయి అది క్రమంగా మైగ్రేన్ తలనొప్పిగా తయారయ్యే ప్రమాదం లేకపోలేదని వైద్యులు చెబుతున్నారు.

నేటి ఆధునిక యాంత్రిక జీవనంలో ఒత్తిడికి లోనయ్యేది ఎక్కు వగా ఆడవారేనని సర్వేలు చెబుతున్నాయి. మగవారు కేవలం సంపా దించడం వరకు మాత్రమే పరిమితం అవుతున్నారు. ఇం ట్లో చిన్నచిన్న విషయాలన్నింటినీ ఆడవారే దగ్గరుండి మరీ చూసు కోవాల్సివస్తోంది. ఉదయం లేచిన దగ్గరనుంచి పాలబిల్లు, కరెంట్ బిల్లు, ఎటిఎంలో డబ్బులు డ్రా చేయడం, అవసరం అనుకుంటే బ్యాంకులకు వెళ్లి గోల్డ్ లోన్ తీసుకురావడం వంటి పనులతో పాటు రొటీన్‌గా తెచ్చే కూరగాయలు, ఇంటి సరుకులు ఇవన్నీ ప్లాన్ చేసుకుని తీసుకురావడంలో మహిళలు ప్రధానపాత్ర వహి స్తున్నారు.

మగవారు కేవలం ఒక పదివేలు లేకపోతే 12 వేలు సింపుల్‌గా తమ భార్యల చేతుల్లో పోసేసి చేతులు దులుపు కుం టున్నారు. మళ్లీ ఆ డబ్బులతోనే చిట్స్ కట్టాలి, ఎల్‌ఐసీ పాలసీలు కట్టాలి, పిల్లల స్కూలు ఫీజులు కట్టాలి వీటన్నింటినీ ఆ వచ్చిన డబ్బుతోనే సరిపెట్టాలి. ఇంకా అవకాశం ఉంటే వీటిల్లోనే సేవ్ చేసి భర్త అవసరాలకి సర్దుబాటు చేయాలి. మళ్లీ మధ్యలో డబ్బుకోసం చెయ్యిచాచాల్సివస్తే భర్తలు నీకిచ్చిన డబ్బుకు లెక్కచెప్పమంటూ దబాయిస్తుంటారు. ఒక పక్క ఇన్ని పనులు ఒంటిచేత్తో చేస్తూనే మరో పక్క తన ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూ ఇంటిల్లిపాది బట్ట లు, అంట్లూ తానే చేయాల్సివస్తోంది. మరి ఇన్ని సమస్యలను నె ట్టుకొస్తున్న మహిళల్లో ఒత్తిడి శాతం పెరిగిపోయి అది క్రమంగా మైగ్రేన్ తలనొప్పిగా తయారయ్యే ప్రమాదం లేకపోలేదని వైద్యు లు చెబుతున్నారు.


ఇప్పుడుఅటువంటి మగ్రేన్‌తలనొప్పికి విరుగు డుగా ఆకుపచ్చని యాపిల్స్ మార్కెట్లో లభ్యమవుతున్నాయి. వీటి ని తింటే మైగ్రేన్ తలనొప్పిని దూరం చేయవచ్చని వైద్యులు చెబు తున్నారు. మైగ్రేన్ ఉన్నవారు తీవ్రమైన తలనొప్పితో బాధపడుతున్నపుడు గ్రీన్ యాపిల్ వాసన పీల్చితే ఉపశమనం లభిస్తుంద ని చికాగోలో జరిపిన పరిశోధనలో తేలింది. మైగ్రేన్ వచ్చినప్పుడు టాబ్లెట్‌కు బదులు గ్రీన్ యాపిల్ వాసన పీల్చిచూడండి తేడా మీకే తెలుస్తుందని నిపుణులంటున్నారు.

పెయిన్ కిల్లర్స్‌కు ఇది మంచి ప్రత్యామ్నాయం.

వాసన పడనివారు పీల్కినప్పటికీ ఎటువంటి దుష్ఫలితాలూ ఉండవంటున్నారు.

యాపిల్‌ను జ్యూస్, స్నాక్స్ రూ పంలో తీసుకున్న వారు రిలాక్స్‌డ్ గా , సంతోషంగా ఉంటున్నార ని సర్వేలు చెబుతున్నాయి. సాధారణంగా మన దేశంలో ఎక్కు వగా సిమ్లా యాపిల్స్ ఎక్కువ వాడకంలో ఉంటాయి.

# సుఖమయ జీవనం



ప్రతిరోజూ కొత్తదనంగా గడపాలని, సంతోషంగా జీవిం చాలని కోరుకోని వారుండరు. కానీ చిన్న చిన్న ఒడిదుడుకులు రాగానే జీవితమంటే విరక్తి తెచ్చుకునే వాళ్లూ ఉన్నారు. నాకెందుకిన్ని కష్టాలు అనుకుంటూ నిరుత్సాహంగా గడుపుతుంటారు. ప్రతి క్షణం ఆనందంగా గడపడమనేది మన దృఢ సంకల్పంపైనే ఆధారపడి ఉంటుంది. ఆచరణలో పెడితే ఆనందంగా జీవించడమనేది చాలా సులభం. అది ఎలానో తెలుసుకుందామా? శారీరకంగా, మానసికంగా తీసుకునే జాగ్రత్తలు ఆనందాన్ని తప్పక ఇస్తాయి. సమస్యల గురించి ఆలోచిద్దామన్నా మనం ఆచరించే పద్ధతులు మనల్ని ఆనందం వైపే నడిపిస్తాయి. దైనందిన జీవితంలో కొన్ని రకాల నిర్ణయాలు పాటించడానికి కాస్తంత కష్టతరంగా ఉన్నా సాధన చేస్తే తప్పకుండా ఫలితం లభిస్తుంది.

**అభిరుచిని అభివృద్ధి పరుచుకుంటూ...**

ప్రతి ఒక్కరూ ఏదో ఒక విషయంలో పూర్తి ఆనందాన్ని పొందుతారు. కానీ దాన్ని అప్పుడప్పు డు మాత్రమే ఆచరణలో పెడు తుంటారు. ఉదాహరణకు పాడటం, డ్యాన్స్ చేయడం అంటే ఇష్టమనుకోండి. వాటిని ఎప్పుడైనా ప్రాక్టీస్ చేయడం కాకుండా ప్రతి రోజూ వాటికోసం ఒక ప్రత్యేకమైన సమ యా న్ని కేటాయించాలి. వాటిని రోజువారీ కార్యక్రమాల్లో భాగంగా చేసుకుంటే ఎంతో ఉత్సాహం మీ సొంతమవుతుంది.

**తర్జనబర్జనలు లేకుండా....**

పని మొదలు పెడదామనుకున్న సమయానికి అనేక రకాల ఆలోచనలు ఊకుమ్మడిగా దాడిచేస్తుంటాయి. ఆ పని చేద్దా మా వద్దా అంటూనే సమయాన్నంతా వృథా చేసుకుంటారు. ఒక నిర్ణయానికి వచ్చే సరికి ఆ పని చేయడానికి సరిపడినంత సమయం ఉండదు. అలా తర్జన బర్జనలు పడుతూ ఆలోచిం చడాన్ని సమస్యగా స్వీకరిస్తారు చాలామంది. ఏం జరిగినా మన మంచికే జరుగుతుందన్న విషయాన్ని ఆచరణలో పెట్టగలిగితే ఎలాంటి పరిస్థి తుల్లోనూ మితిమీరి టెన్షన్ పడ రు. మనం చేసే పనివల్ల ఫలితం మంచి,చెడు అయినా వాటి నుంచి అనుభవం జ్ఞానం పొందొచ్చు. ఫలితం సక్రమంగా లేకపోతే జీవితంలో వేసే మరోఅడుగులో కాస్తంత ఎక్కువ జాగ్రత్త పాటిస్తాం. కాబట్టి ప్రతి క్షణాన్ని ఓ అనుభంగా తీసుకో గలగాలి. అప్పుడు ఏవీ సమస్యలుగా కనబడవు.

**వర్తమానంలో జాగ్రత్తగా...**

క్షణం క్రితం జరిగిన ఏ విషయం మనకు జ్ఞాపకాలను మి గుల్చుతుందే గాని తిరిగి కోల్పోయిన సమయాన్ని ఇవ్వదు. గ తాన్ని నెమరు వేసుకునే అలవాటు తక్కువగా ఉండాలి. రోజు లో ఎంత సమయాన్ని గడిచిపోయిన విషయాలకోసం వెచ్చి స్తున్నామో పరిశీలించండి. అందులో ఉపయోగపడేవి చాలా తక్కువగానే ఉంటాయి. చేస్తున్న పనిని వదిలిపెట్టి గతంలోకి వెళ్లిపోతే రేపు అనేది శూన్య మవుతుంది. వర్తమానాన్ని ఎంత జాగ్రత్తగా ఉపయోగించుకుంటామో అంత మంచి భవిష్యత్తు మనచేతుల్లో ఉన్నట్టు. మంచినీళ్లు తాగుతున్నా, భోజనం చేస్తున్నా శ్రద్ధగా, ఇష్టంగా చేయాలి.

**టేక్ ఇట్ ఈజీ పాలసీ..**

కొంతమంది కొన్ని విషయాలను వినడానికి ఇష్టపడరు. అలాగే చుట్టూ ఉన్న పరిస్థితులన్నీ కూడా తమకు అనుకూలం గా ఉంటేనే ఇమ డటానికి ఇష్టపడుతుంటారు.

# మొటిమల నివారణకు ఇలా చేయండి..



**టీ**నేజర్లు మొటి మల నివారణ కోసం ఏవేవో క్రీములు వాడుతుం టారు. కానీ మన ఇంట్లో ఉండే వస్తువులతోనే మొటి మలను నివారిం చవ చ్చు. ఆ చిట్కాలేంటో తెలుసు కుందాం. తులసి ఆకు, రసం కొంచెం మెత్త గా కలిపి రాత్రి పడుకో బోయే ముందు ముఖా నికి రాసుకుని ఉదయం గోరువెచ్చని నీటితో ముఖం కడుక్కుంటే మొటిమలు పోతాయి.

అలాగే కొంచెం వేపాకు మెత్తగా నూరి దానికి చందనం పొడి కలిపి మొటిమల మీద పూసి గంట తర్వాత స్నానం చేయండి మొటిమలు తొలగిపోతాయి. రోజ్‌వాటర్‌లో చందనంపొడి పసుపు నీళ్లలో కలిపి పేస్టులా చేసి ముఖానికి రాసి పది నిమిషాల తర్వాత కడిగినా ఫలితం ఉంటుంది. మందులషాపులలో లభించే క్లియరాసిల్ ఆయింట్‌మెంట్ ప్రతిరోజూ రాత్రిపూట రాసుకుని ఉదయం గోరువెచ్చని నీటితో కడగండి. చందనం పొడి, కర్పూరం పొడి నీటిలో కలిపి పేస్టులా చేసి రాత్రిపూట రాసుకుని ఉదయమే కడుక్కుంటే మొటిమలు పోతాయి.

# చేప హల్‌చల్ !



బీజింగ్: సెంట్రల్ చైనాలోని హునన్ ప్రావిన్స్‌లో వుగంగ్ సిటీలో ఓ అరుదైన చేప అందరినీ ఆకర్షిస్తోంది. ఈ చేప తల భాగం మనిషి ముఖాన్ని పోలి వింతగా కనిపిస్తోంది. నలుపు, గోధుమ రంగుల్లో ఉన్న ఈ చేప 36 సెంటీ మీటర్ల పొడవు, 800 గ్రాముల బరువు ఉంది. విశేషమేంటంటే ఈ చేప కళ్లు, నోరు, ముక్కుభాగం మనిషికి ఉన్నట్టే ఉన్నాయి. ఈ చేప ఫొటోలు చైనా ఇంటర్నెట్ ప్లాట్‌ఫామ్స్‌లో వైరల్ అవుతోంది. వుగంగ్ సిటీలో నివసిస్తున్న క్వియు ఝియోహ్వా అనే ఎలిమెంటరీ స్కూల్ టీచర్ ఈ అరుదైన చేపను గత ఏప్రిల్ 30న ఓ రిజర్వాయర్‌లో పట్టుకున్నాడు. క్వియు గత 20 ఏళ్లుగా చేపల వేటకు వెళ్తున్నా, తొలిసారి ఇలాంటి అరుదైన చేప దొరికింది. ఆయన తన ఇంట్లో దీన్ని పెంచుకుంటున్నాడు. ఇలాంటి చేపలు ఉండటం చాలా అరుదైన చైనా మీడియా వార్తలు ప్రచురించింది. 2010లో ఇలాంటి చేప ఉన్నట్టు ఇంగ్లండ్ మీడియా వెల్లడించింది. ఈ చేపను కొనుగోలు చేసేందుకు యజమానికి 40 వేల ఫౌండ్లను ఆఫర్ చేశారని పేర్కొంది.

# అమ్మాయిల్లో థైరాయిడ్ సమస్య...



ఇటీవల కాలంలో థైరాయిడ్ సమస్య ఎక్కువగా టీనేజ్ అమ్మాయిల్లో కనిపిస్తోంది. టీనేజ్‌లో ఉండగానే ఈ వ్యాధిని గుర్తించి తగిన పోషకాహారం, వైద్యుడు సూచించిన మందులు వాడినట్లయితే 40-50 సంవత్సరాల మధ్యకాలంలో వచ్చే రుతు సంబంధ వ్యాధుల నుండి రక్షించుకోవచ్చునని వైద్యులు సూచిస్తున్నారు. మానవ శరీరంలోని వినాళ గ్రంధులలో ఈ థైరాయిడ్ ఒక గ్రంథి. మన శరీర వ్యవస్థనంతటినీ మెదడు తన అదుపులో ఉంచుకుంటుంది. ఒక ప్రణాళిక ప్రకారం మెదడు తన దైనందిన కార్యక్రమాలను నిర్వహించేందుకు రెండు అత్యంత కీలకమైన వ్యవస్థలపై ఆధారపడుతుంది. అందులో ఒకటి నాడీ వ్యవస్థ. రెండవది వినాళ గ్రంథి వ్యవస్థ దీనినే ఎండోక్రైన్ వ్యవస్థ అంటారు. ఈ ఎండోక్రైన్ వ్యవస్థలో అతి ముఖ్యమైన గ్రంథి థైరాయిడ్ గ్రంథి. సాధారణంగా థైరాయిడ్ గ్రంథి రెండు గ్రంథుల సముదాయం. అవి థైరాయిడ్ గ్రంథి ఒకటి మరొకటి పేరా థైరాయిడ్ గ్రంథి. థైరాయిడ్ గ్రంథి తైరాక్సిన్, (టి 4), ట్రై అయిడో తైరోనిన్ (టి 3) అనే హార్మోన్లను విడుదల చేస్తుంది. పేరా థైరాయిడ్ గ్రంథి పేరా థైరాయిడ్ హార్మోన్‌ను విడుదల చేస్తుంది. కాల్షియం వినియోగాన్ని నియంత్రిస్తుంది. నేడు థైరాయిడ్ సమస్య ప్రతి ఆరుగురు మహిళల్లో ఒకరికి తప్పక ఉంటోందని సర్వేలు సూచిస్తున్నాయి.

వెనకటికాలంలో పోషకాహార ఫలితంగా ఎక్కువగా థైరా యిడ్ సమస్య ఉండేదికాదు. అయితే ఇటీవలకాలంలో ఈ థైరాయిడ్ గ్రంథి అస్తవ్యస్తంగా మారి ఆడవారు, చిన్న పిల్ల లలో ఎక్కువగా బాధపడటం మనం చూస్తున్నాం.

**వ్యాధికి మూలం** : శరీరంలో వ్యాధినిరోధక వ్యవస్థ మనల ను శరీరంలో రోగాలను వృద్ధిచేసే సూక్ష్మక్రిములనుండి రక్షి స్తుంది. అయితే రోగనిరోధకశక్తి తక్కువగా ఉండే అపరిపక్వ ఆహారాన్ని తీసుకోవడం వలన, విషతుల్యమైన ఆహారం శరీ రంలో పంపించడం వలన మనలో రోగ నిరోధక శక్తి నశించి. అంతర్గత వ్యతిరేకశక్తులు అధికం అయ్యాయి. కలుషితమైన నీరు తాగడం, ఆధునిక ఆహారపు అలవాట్లు, వాయుకాలుష్య వంటి ప్రాకృతిక అసహజాలవలన కూడా థైరాయిడ్ సమస్య లు అధికమవుతున్నాయి.చెట్లు నరికివేత ప్రక్రియతో ఆక్సిజన్ శాతం తగ్గిపోయి కార్బన్ డైయాక్సైడ్ శాతం వాతావరణంలో పెరిగిపోవడం కూడా ఈ సమస్యకు కారణం. ఇటీవల కాలం లో రోగాలను త్వరితగతిన తగ్గేందుకు కొన్నిరకాలైన మందు ల ప్రభావంతో థైరాయిడ్ సమస్య అధికమవుతోంది. అలాగే కొన్నిరకాలైన ఎలర్జీకలి గించే ఆహారపదార్థాలను తెలియకుం డా తినేయడంతో జలుబు,తుమ్ములు,దగ్గు,ఆస్మా, చర్మంకమి లిపోవడం,జుట్టు రాలి పోవడం, కళ్లమంటలు, దురద వంటి వ్యాధుల తీవ్రతను తొలిదశలోనే గుర్తించలేకపోవడం.

**మానసిక ఒత్తిడి** : ఆహారపుఅలవాట్లకు తోడుమనం నిత్యం అనేక సమస్యలతో సతమతం అవుతుంటాం. అధిక ఒత్తిడితో అనేకమానసిక రుగ్మతలకుగురవు తున్నాము. థైరాయిడ్ సమ స్యకు ఇది కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. ఆర్థిక సమస్య లు, ఇంటి సమస్యలు, బైటి సమస్యలు ఇలా

ఉదయం లేచిన దగ్గరనుంచి రాత్రి పడుకోబోయేదాకా అనేక ఒత్తిళ్లకు గురవు తుంటాము. అయితే నేటి ఆధునిక కాలంలో మగవారి కన్నా ఆడవారిలోనే ఈ ఒత్తిడి శాతం అధికంగా ఉండటం గమనా ర్హం. ప్రతిరోజూఇంటిల్లిపాది చాకిరీచేసుకుంటూ తాను కూడా ఆఫీసుకు వెళ్లి మళ్లీ వచ్చీరాగానే వంటపనులు చేస్తూ ఒక యంత్రంలా పనిచేసుకుంటూపోతున్న ఆడవారిలో మానసిక ఒత్తిడి తీవ్రత అధికంగా ఉండి ఆహారవేళల్లో కూడా నియమ నిబంధనలు పాటించకపోవడంతో థైరాయిడ్ ప్రభావం వారి లో ఎక్కువగా ఉంటోందని తేలింది. **అయోడిన్ లోపంతో** : అయోడిన్ తక్కువగా ఉండే ఆహారపదార్థాలను ఎక్కువగా తినడం వలన శరీరంలో హైపర్ థైరాయిడ్‌ఏర్పడుతుంది. ఇదిఎక్కువగాఅడవి, కొండ ప్రాంతా లలో నివసించేవారిలో అధికంగా కనిపిస్తుంది. వారు తీసుకు నే ఆహారంలో అయోడిన్ శాతం తక్కువగా ఉంటుంది. అలాగే వారు పండించే భూముల్లో కూడా అయోడిన్ శాతం ఎక్కువ వర్షాల వలన భూసారంతో కొట్టుకునిపోవడం వలన కూడా ఈ సమస్య వస్తుంది.

**థైరాయిడ్ లక్షణాలు** : థైరాయిడ్ లోపం ఉన్నవారిలో చేతులు వణకడం, ఎక్కువ వేడిని తట్టుకోలేకపోవడం, అధి కంగా చెమటలు పట్టడం, గొంతు వాపు, శ్వాసపీల్చుకోవడం కష్టంగా మారడం, అధికబరువు, ఆకలి మందగించడం, కొం దరు అధికబరువుఉంటారు.

మరికొందరు అతిగానూ చిక్కిపో తారు. కొందరు పెద్దవారిలో బరువు తగ్గిపోవడం, విరేచనలా లు కలుగుతుంటాయి. ఆహారంరుచిగా ఉండకపోవడం, పల్సు రేటుపెరగడం, మెట్లుఎక్కలేకపోవడం, మాటరాకుండా ఆయా సపడటం, వాంతివచ్చినట్లుండటం, కాళ్లనొప్పులు, కండరా లు బలహీనంగా ఉండటం, అరచేతులు ఎర్రగా మారడం కని పిస్తుంది.



తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయం దగ్గర ఉన్న 'గోశాల' వద్ద వైభవంగా జరిగిన సంక్రాంతి సంబరాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి దంపతులతో కలసి పాల్గొన్న టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి

# మూడో టెస్టూ హుష్...సఫారీలదే సిరీస్

దక్షిణాఫ్రికా గడ్డపై టెస్టు సిరీస్ సాధించి చరిత్ర సృష్టించాలనుకున్న భారత జట్టుకి మరోసారి నిరాశే ఎదురైంది. సిరీస్ సాధించి చిరకాల విజయం అందుకోవాలంటే తప్పక గెలవాల్సిన మూడో టెస్టులో టీమ్ఇండియా ఘోర పరాజయం పాలైంది. ఆతిథ్య సఫారీ జట్టు 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి 2-1 తేడాతో సిరీస్‌ను సొంతం చేసుకుంది. దక్షిణాఫ్రికా విజయంలో కీగన్ పీటర్సన్, కెప్టెన్ డీన్ ఎల్గర్, లుంగి ఎంగిడి, కగిసో రబాడ కీలకంగా వ్యవహరించారు. ఓవర్‌నైట్ స్కోరు 101/2తో నాలుగో రోజు ఆట ప్రారంభించిన దక్షిణాఫ్రికా ఎలాంటి తడబాటు లేకుండా లక్ష్యాన్ని ఛేదించింది. మరో వికెట్ మాత్రమే నష్టపోయి కావాల్సిన పరుగులను సునాయాసంగా (212) రాబట్టింది. కీగన్ పీటర్సన్ (82: 113 బంతుల్లో 10x4) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. డీన్ ఎల్గర్ (30) పరుగులు చేసి ఔటయ్యాడు. వాండర్ డస్సెన్ (41లి), తెంబా బవుమా (32లి) మిగతా పని పూర్తి చేశారు. ఏ దశలోనూ భారత్ జట్టు వైపు గెలుపు త్రాసు తూగలేదు. భారత బౌలర్లలో బుమ్రా, మహమ్మద్ షమి, శార్దూల్ ఠాకూర్ తలో వికెట్ పడగొట్టారు.

తొలి ఇన్నింగ్స్‌లో లభించిన 13 పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన టీమ్ఇండియా 198 పరుగులకు ఆలౌటైన విషయం తెలిసిందే. యువ వికెట్ కీపర్ రిషభ్ పంత్ (100: 139 బంతుల్లో 6x4, 4x6) శతకంతో రాణించినా.. మిగతా బ్యాటర్ల నుంచి సహకారం అందలేదు. కెప్టెన్ విరాట్ కోహ్లీ (29) ఫర్వాలేదనిపించినా.. కేఎల్ రాహుల్ (10), మయాంక్ అగర్వాల్ (7), ఛెతేశ్వర్ పుజారా (9), అజింక్య రహానె (1) విఫలమయ్యారు. దీంతో రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా ముందు 212 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం ఛేదనకు దిగిన దక్షిణాఫ్రికా మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.

అంతకు ముందు తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 223 పరుగులకు ఆలౌట్ అయిన విషయం తెలిసిందే. కెప్టెన్ విరాట్ కోహ్లీ (79: 201 బంతుల్లో 12x4, 1x6), ఛెతేశ్వర్ పుజారా (43: 77 బంతుల్లో 7x4) మినహా మిగతా బ్యాటలెవరూ పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో కగిసో రబాడ నాలుగు, మార్కో జాన్సన్ మూడు, లుంగి ఎంగిడి, కేశవ్ మహరాజ్, ఆలివీర్ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన దక్షిణాఫ్రికాను భారత బౌలర్లు 210 పరుగులకే ఆలౌట్ చేశారు. బుమ్రా ఐదు వికెట్ల ప్రదర్శన చేయగా.. ఉమేశ్ యాదవ్, మహమ్మద్ షమి తలో రెండు, శార్దూల్ ఠాకూర్ ఒక వికెట్ తీశారు.

## విజయవాడ ఇంద్రకీలాద్రిపై వైభవంగా

# సంక్రాంతి వేడుకలు





ఇంద్రకీలాద్రి (విజయభాను న్యూస్) : విజయవాడ ఇంద్రకీలాద్రిపై భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ ఈవో భ్రమరాంబ, వైదిక కమిటీ సభ్యులు, ఆలయ పండితులు, భోగి మంటను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని వివిధ రకాల పుష్పాలతో అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయ మహామండపం 7వ అంతస్తులోని పెద్ద రాజగోపురం ఎదురుగా బొమ్మకొలువును ఏర్పాటు చేశారు. భోగ భాగ్యాలు, సిరి సంపదలతో ప్రజలంతా ఆనందంగా ఉండాలని అందరికీ కనకదుర్గమ్మ ఆశీస్సులు లభించాలంటూ దుర్గమల్లేశ్వర దేవస్థానం పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులు.. ఆలయంలో ఏర్పాటు చేసిన భోగి మంటలు, బొమ్మల కొలువు, ముగ్గులు, గొబ్బెమ్మలు, హరిదాసులు, గంగిరెద్దుల విన్యాసాలు చూసి ఎంతో ఆనందించారు.

# ముగ్గులు వేసిన అరకు ఎంపీ మాధవి



కొయ్యూరు (విజయభాను న్యూస్) : భోగి మంటలు ప్రతీ ఇంట్లో కొత్త వెలుగులు నింపాలని అరకు ఎంపి గొడ్డేటి మాధవి ఆకాంక్షించారు. భోగి పండుగను పురస్కరించుకొని శుక్రవారం కొయ్యూరు మండలం ఎంపి స్వగ్రామమైన శరభన్నపాలెంలో భోగి పండుగనపు ఘనంగా జరుపుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి వాకిట్లో ముగ్గురు వేసి సందడి చేశారు. సంక్రాంతి అంటే కేవలం పండుగ మాత్రమే కాదని, మన సంస్కృతి సంప్రదాయం అని ఎంపి మాధవి పేర్కొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు

## స్వరూపానందేంద్ర చేతుల మీదుగా భోగిమంట ప్రారంభం - ముగిసిన ధారోత్సవాలు





సింహాచలం (విజయభాను న్యూస్) : శ్రీశ్రీశ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామి వారి దేవాలయంలో సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు విశాఖ శారదాపీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు ఈవో సూర్యకళ ధర్మకర్తల మండలి సభ్యులు స్వామీజీ కి స్వాగతం పలికి బోగిమంట వేయించారు. అనంతరం స్వామీజీ సింహాద్రినాథుని దర్శనం చేసుకున్నారు. హైందవ సంప్రదాయంలో పండుగల విశిష్టతను ఈసందర్భంగా స్వామీజీ మీడియాకి వివరించారు సంక్రాంతి సంబరాలలో భాగంగా సంక్రాంతి శోభను ప్రతిబింబించే విధంగా రంగు రంగుల హరివిల్లు లు హరిదాసులు డుడు బసవన్నలు బొమ్మల కొలువులు పూరిగుడిసెలు ఏద్దులు ధాన్య రాశులు చెరుకు గడలు మొదలగు వాటివలన పల్లెటూరి వాతావరణం ప్రతిబింబింప చేశారు. ధారోత్సవాలు శుక్రవారంతో వైభవం గా ముగిసాయి.



ఉత్సవంలో భోగిపండుగా పర్వదినాన్ని పురస్కరించు కుని సింహాచలేశుడు పరివారంతో కలిసి గంగధారకు తరలివెళ్లారు. పరివారమంతటికి వైదిక పెద్దలు పంచా మృతాభిషేకం స్నపన తిరుమంజనం జరిపించారు. అనంతరం సింహాచలేశుని పరివారాన్ని దేవాలయానికి తోడ్కొని వచ్చారు. భోగి పండుగ సందర్భంగా ఉత్తరాంధ్రా జిల్లాల నుండి వేలాదిగా రైతులు తరలివచ్చి సింహాద్రి అప్పన్నకు తొలిపంటను సమర్పించారు.



# కష్టాల కడలిలో ప్రజల పండగలు

## ప్రభుత్వంపై ధ్వజమెత్తిన టీడీపీ

## భీమిలి ఇంచార్జ్ కోరాడ రాజబాబు



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : పండగలు వేళ ప్రజలు కష్టాలలో ఉండటానికి కారణం వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ద్వంద్వ వైఖరే కారణమని బీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు అన్నారు.కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో భోగి పండగను పురస్కరించుకుని స్థానిక టి డి పి కార్యాలయం వద్ద మంటను వెలిగించి వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కరపత్రాలను మంటలో వేసారు. ఈ సందర్భంగా కోరాడ రాజబాబు మాట్లాడుతూ సంక్రాంతి, దసరా, దీపావళి, ఉగాది, వినాయక చవితి లాంటి పండగలు ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని అన్నారు. అలాంటిది వైసిపి ప్రభుత్వం పుణ్యమా అని ఆంధ్రులకు పండగ సందడే లేకుండా పోయిందని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో లేక పోవడం ఒక కారణమయితే ప్రజలపై లేనిపోని పన్నుల భారం వేసి ఆర్థికంగా ప్రజలకు తంటాలు పెట్టిస్తున్నారని కోరాడ రాజబాబు అన్నారు. టి డి పి రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ జగన్ రెడ్డి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధి విధానాలతో యావత్ రాష్ట్రమంతా కుడేలాయిందని అన్నారు. ఈ మూడేళ్ళ కాలంలో పండగల సరదా లేకుండా పోయిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా ప్రతీ ఒక్క కుటుంబానికి పండగ వేళ సంక్రాంతి కానుకలు, క్రిస్మస్ కానుక, రంజాన్ తోపా పేరుతో నిత్యావసర వస్తువులు ఉచితంగా ఇచ్చి పేద, ధనిక కుటుంవాలు తేడా లేకుండా అందరూ సంతోషంగా ఉండేవారని అన్నారు. తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ఏ.ఎన్.రాజు మాట్లాడుతూ ప్రజల కష్టాలను అర్థం చేసుకుని పాలన చేసే ప్రభుత్వాలను చూసాను గాని, ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి ప్రజలకు పన్నుల మీద పన్నుల భారం మోపి అప్పుల ఊబిలోకి నెట్టేసి కష్టాల పాలు చేస్తుందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్ ప్రసాద్, గరికిన పరశురాం, తుపాకుల సంతోష్ , ఎంపిటిసి రమణ, దాకమర్రి సర్పంచ్ అల్లు చిన్నయ్య తాటితూరు రాము, గొలగాని నరేంద్ర, కొక్కిరి అప్పన్న, మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, పైడిపల్లి ఎల్లయ్యమ్మ, గండిబోయిన పోలిరాజు, సంకురుబుక్త జోగారావు, దాసరి వెంకటేష్, కంచెర్ల కామేష్, సిద్ధార్థ వర్మ వాసుపల్లి వంశీ, వియ్యపు పోతురాజుతదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com